


RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక





ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 152 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం - 22 - జులై - 2026 | వెల రూ. 5 /-

# తెలంగాణకు ఐఐఎం..?

## - ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదన్న కేంద్రం

- తెలంగాణకు ఐఐఎం ఏర్పాటుపై కేంద్రం స్పష్టత
- విధానపరమైన అంశాల ఆధారంగానే కొత్త ఐఐఎంలు అని సూచన
- తెలంగాణలో 2,070 ఉన్నత విద్యాసంస్థలు ఉన్నట్లు వెల్లడి





GOVERNMENT OF INDIA
MINISTRY OF EDUCATION
DEPARTMENT OF HIGHER EDUCATION

LOK SABHA
UNSTARRED QUESTION NO. 162
ANSWERED ON 20/07/2026

**Establishment of an Indian Institute of Management in Telangana**

**162. Dr. Mallu Ravi**

Will the Minister of EDUCATION be pleased to state:

(a) whether the Government has adopted any policy or criteria for equitable establishment of Indian Institutes of Management (IIMs) across the States and Union Territories, if so, the details thereof;

(b) whether Telangana, despite being in existence for over a decade, remains one of the major States without an IIM and if so, the reasons therefor;

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రాష్ట్రంలో ఐఐఎంను ఏర్పాటు చేయాలన్న ఆలోచన ప్రస్తుతానికి లేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం కేంద్రం ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది.ఐఐఎం మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం నుంచి తమకు విజ్ఞప్తి అందిందని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ వెల్లడించారు. అయితే, ప్రాంతీయ సమతుల్యత, వనరుల లభ్యత వంటి విస్తృత విధానపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే కొత్త విద్యా సంస్థలను కేంద్రం ఏర్పాటు చేస్తుందని ఆయన వివరించారు. ప్రస్తుతం దేశంలోని 21 రాష్ట్రాల్లో మొత్తం 22 ఐఐఎంలు ఉన్నాయి. తెలంగాణతో పాటు గోవా, మణిపూర్, మిజోరాం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో ఐఐఎంలు లేవు. ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2023-24 గణాంకాలను ఉటంకిస్తూ, తెలంగాణలో ప్రస్తుతం 2,070 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. వీటిలో 604 సంస్థలు మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తున్నాయని, అందులో 20 విశ్వవిద్యాలయాలు, 570 కళాశాలలు, 14 స్వతంత్ర సంస్థలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. "హైదరాబాద్ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) హైదరాబాద్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలు ఇప్పటికే తెలంగాణలో ఉన్నాయి. వీటికి అదనంగా, 2023లో ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది" అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు, ప్రతిభావంతులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం గత కొంతకాలంగా ఐఐఎం కోసం గట్టిగా పట్టుబడుతోంది. దేశవ్యాప్తంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన మేనేజ్‌మెంట్ విద్యను విస్తరించే దిశగా చర్చలు జరుగుతున్న తరుణంలో కేంద్రం ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త ఐఐఎంల ఏర్పాటుపై నిర్ణయాలు కేవలం విజ్ఞప్తుల ఆధారంగా కాకుండా, భౌగోళిక సమతుల్యత, నిధుల కేటాయింపు వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే పలు రాష్ట్రాలకు ఐఐఎంలు మంజూరు చేసినప్పటికీ, తెలంగాణ అభ్యర్థనకు మాత్రం ప్రస్తుతానికి సానుకూల స్పందన లభించలేదు.

## పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలి - ప్రధాని మోదీ



- హైదరాబాద్‌లోని నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్
- నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ

2



## హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల్లో వేగం పెంచాలి

### - అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

- హకీంపేట్‌లో నిర్మిస్తున్న పలు విద్యా సంస్థల భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు ఇకపై ప్రతీ నెలా ఒక రోజు సైట్‌లోనే బస చేస్తానన్న సీఎం స్పష్టం
- భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల పట్టాలను వచ్చే వారంలోగా పూర్తిస్థాయిలో అందజేయాలని అధికారులకు ఆదేశం

2

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

- బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు



- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన ......

2

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'

### - కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు



- విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్
- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

2

## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు : హరీశ్ రావు



- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

2

## రాజకీయ నాటకాలు వద్దు

### కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం



- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

2

## ఓటర్ల జాబితా సవరణ : ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన

- ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదని స్పష్టీకరణ
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇతర గుర్తింపు పత్రాలతో నమోదు చేసుకునేందుకు అవకాశం




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫామ్‌లు నింపడానికి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అయితే, దరఖాస్తు ఫారాలు నింపే సమయంలో ఆధార్ వివరాలు సమర్పించడం తప్పనిసరి అని కొందరు భావిస్తుండటంతో సీఈవో ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఆధార్ కార్డు లేని కారణంగా ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఆధార్ కార్డు అందుబాటులో లేని అర్హులైన పౌరులు, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు లేదా కొత్తగా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు...

2

# హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల్లో వేగం పెంచాలి

**- అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**మొదటిపేజీ తరువాయి..** వికారాబాద్ జిల్లా హకీంపేటలో ఏర్పాటు చేస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను తక్షణమే వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్‌కు సంబంధించి నిర్మాణంలో ఉన్న ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, వెటర్నరీ, ఫిజియోథెరపీ – పారామెడికల్ కాలేజీలు మరియు సంబంధిత హాస్టళ్ల పనులను, ప్రాంతీయ అభివృద్ధి ప్రణాళికలను ఆయన క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల ప్రగతి నెమ్మదిగా సాగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఇక నుంచి ప్రతి నెలా పనుల ప్రగతిపై సమీక్ష జరపడమే కాకుండా నెలకొక రోజు సైట్‌లోనే బస చేస్తానని స్పష్టం చేశారు. పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జరుగుతున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వచ్చే వారంలోగా బాధితులకు పట్టాలు అందజేయాలని ఆదేశిస్తూ అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలి - ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** దేశవ్యాప్తంగా 26 నగరాల్లో 1,159 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ ఉందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–1ను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో అమలు చేసిందని, ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద కేంద్రం రూ.1,204 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎటువంటి మెట్రో ప్రాజెక్టులు అమలులో లేవని, అందువల్ల కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందించలేదని కూడా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మెట్రో ఫేజ్–2 విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్స్, పాతబస్తీ మరియు శివారు ప్రాంతాలను కలుపుతూ పలు కారిడార్లలో విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను (డీపీఆర్) కూడా ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ప్రాజెక్టు వ్యయాన్ని చెరిసగం పంచుకోవడానికి లేదా అవసరమైతే పూర్తి వ్యయాన్ని భరించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.

# రాజకీయ నాటకాలు వద్దు

**- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం**

**మొదటిపేజీ తరువాయి..** కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణ

**- ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన**

**మొదటిపేజీ తరువాయి..** అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఓటరు జాబితాలో తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా, సుదర్శన్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎన్నికల అధికారులతో (డీఈఓలు) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వారాంతం నాటికి జిల్లాల్లో ఓటర్ల గణన ప్రక్రియ కనీసం 90 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన ఓటర్లను బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తిరిగి భౌతిక పత్రాలు కోరకూడదని, అలాగే ఆధార్ కార్డుల కోసం ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తుల సమర్పణలో ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలి - ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి - బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి..** వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను నేరుగా సందర్శించాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యమిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. మరొక వైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

# 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'

**- కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు**

**మొదటిపేజీ తరువాయి..** నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో 'జెన్–జెడ్' ఉద్యమం తప్పదని తాను పదినెలల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు - హరీశ్ రావు

**మొదటిపేజీ తరువాయి..** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక తీవ్రంగా నష్టపోయారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి మాటలు నమ్మి నాట్లు వేసుకుంటే, ఇప్పుడు నీళ్లు రాక ఆ నారుమడులన్నీ ముదిరిపోయి పుచ్చిపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. దేవాదుల నుంచి 38.16 టీఎంసీల నీటిని ఎత్తిపోసి, 22 రిజర్వాయర్లను నింపి ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం డైలాగులు కొట్టిందని విమర్శించారు. అసలు ఆ నీళ్ల మంత్రికి దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా తెలియదని హరీశ్ ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల నిర్వహణపై కనీస అవగాహన లేదని విమర్శించారు. దేవాదుల అనేది బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టు అని, ఆ విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో కుంటిసాకులు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిన ప్రభుత్వం... మరి దేవాదుల వద్ద నీళ్లు ఎత్తడానికి ఏం అడ్డంకి వచ్చిందో సమాధానం చెప్పాలని నిలదీశారు. తాను ప్రెస్ మీట్ పెట్టి నిలదీసిన తరవాతే మంత్రులు హెలికాప్టర్ వేసుకుని అక్కడికి పరిగెత్తారని తెలిపారు. రేపే మోటార్లు నడుపుతామని మంత్రులు ఒకరిని మించి ఒకరు ఉపన్యాసాలు దంచారని, కానీ ఎనిమిది రోజులు గడిచినా ఇప్పటికీ 10 మోటార్లు కూడా స్టార్ట్ కాలేదని ఎద్దేవా చేశారు. మంత్రులు వెళ్లిన రోజు ఏడు మోటార్లు నడిస్తే, తెల్లారేసరికి అవి ఐదుకి పడిపోయాయని, కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప చేతల్లో శూన్యమని అన్నారు.

# ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..

**రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :**
నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి. చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు.

## కేజీ వీల్స్ ధాటికి ధ్వంసమవుతున్న రహదారులు.. పట్టించుకోని అధికారులుపట్టించుకోని పంచాయతీ అధికారులు





**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలోని ప్రధాన రహదారి పై ట్రాక్టర్ల కేజీ వీల్స్ యథేచ్ఛగా తిరుగుతుండటంతో సీసీ మరియు బీటీ రోడ్లు తీవ్రంగా ధ్వంసమవుతున్నాయి. పొలాల్లో పనిచేసేందుకు వాడే కేజీ వీల్స్‌ను రోడ్లపై తీసుకెళ్లకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు వాటిని తొలగించకుండానే రోడ్లపై నడుపుతున్నారు. దీనివల్ల రోడ్లు తవ్వివేసినట్లుగా మారి, గుంతలు పడి రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతోంది.ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు!ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు సర్పంచ్‌కు, వీడీసీ సభ్యులకు విన్నవించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో కేజీ వీల్స్ నిర్ నిర్భయంగా రోడ్లపై తిప్పుతున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లు ఇలా కళ్ల ముందే పాడైపోతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."లక్షలు వెచ్చించి వేసిన రోడ్లు కేజీ వీల్స్ వల్ల కొద్దిరోజుల్లోనే పాడవుతున్నాయి. దీనిపై సర్పంచ్, వీడీసీ సభ్యులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. వర్షకాలంలో ఈ గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది."రోడ్లపై కేజీ వీల్స్‌తో తిరిగే ట్రాక్టర్ యజమానులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.పంచాయతీ అధికారులు మరియు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కేజీ వీల్స్ వినియోగంపై కఠినమైన నిబంధనలు అమలు చేయాలి.దెబ్బతిన్న రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు రవాణా ఇబ్బందులు తప్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో మొక్కజొన్న రైతులకు కీలక సూచనలు- వ్యవసాయ అధికారి దండెం విజయ్ చంద్ర



**మిడ్జిల్ , నేటి శుభోదయ :**
మిడ్జిల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ముమ్మరంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత ఫారాలను పూర్తిగా నింపి వచ్చే నెల 3వ తేదీలోపు తప్పనిసరిగా సమర్పించాలని ఎమ్మార్వో రాఘవేందర్ రెడ్డి ఆదేశించారు.గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, బీఎల్‌వోలు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.అర్హుల వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేసి, గడువులోపు ఫారాలను అందజేయాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం లేదా ఆలస్యం చేయకుండా ఎన్యుమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులో నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులకు ఎమ్మార్వో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, సర్పంచ్ ఎడ్ల శంకర్, జిపిఓ, కార్యదర్శి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నెహ్రూ గల్లీలో మిషన్ భగీరథ తాగునీటి సమస్య పరిష్కారానికి మి నీ ట్యాంక్ నిర్మాణం

- **గ్రామ పంచాయతీ నిధులతో చర్యలు: సర్పంచ్ మల్లెల సాయిచరణ్**



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సిరికొండ మండకేంద్రంలో గ్రామ పంచాయతీస్థానిక నెహ్రూ గల్లీలో ఎదురవుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామ పంచాయతీ నిధులతో త్వరలోనే 'మినీ ట్యాంక్' ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ మల్లెల సాయిచరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెహ్రూ గల్లీ ప్రాంతంలో బోర్ల ద్వారా నీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు పూర్తిగా గ్రామ నీటి ట్యాంకు పైనే ఆధారపడుతున్నారన్నారు. ఇటీవల మిషన్ భగీరథ నీటి సరఫరాలో సాంకేతిక లోపం వల్ల సరఫరా నిలిచిపోయినప్పుడు, గ్రామస్థులకు ఇబ్బంది కలగకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించినట్లు గుర్తుచేశారు.భవిష్యత్తులో స్థానికులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే ముందస్తు చర్యగా ఈ మినీ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల అమలు, అనుసరణ (కంప్లయన్స్) నివేదికల సమర్పణ, ప్రమాదాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రుల మ్యాపింగ్, ఆక్రమణల తొలగింపు, అత్యవసర స్పందన వ్యవస్థ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి సిపి సునీల్ దత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినవి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, క్రిటికల్ జంక్షన్లలో అవసరమైన రోడ్డు భద్రతా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు.జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల వెంట వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ ప్రాంతాలు, ప్రతి 40 నుంచి 50 కిలోమీటర్ల కు ఒకసారి ప్రజలకుఅవసరమైన పార్కింగ్, మరుగుదొడ్లు, ఇతర వే సైడ్ సదుపాయాల వివరాలతో కూడిన అనుసరణ నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘనను నమోదు చేసి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించే వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉంచి, జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించాలని, అంబులెన్స్ సేవలు కూడా దానికి అనుసంధానమై ఉంచాలని తెలిపారు. జాతీయ రహదారు లకు సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మ్యాపింగ్ పూర్తిస్థాయిలో ఉండాలని ఆదేశించారు.జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని, జాతీయ రహదారులకు అక్రమంగా ప్రవేశ మార్గాలు కల్పిస్తున్న దాబాలు, వాణిజ్య సంస్థలు, ఇతర నిర్మాణాలను కేంద్ర జాతీయ రహదారుల చట్టం ప్రకారం తొలగించాలని సూచించారు. జాతీయ రహదారుల సేఫ్టీ జోన్ పరిధిలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లను శాశ్వతంగా సరిదిద్దేందుకు అందుబాటులో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని కలెక్టర్ సూచించారు. బ్లాక్‌స్పాట్ల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్‌హెచ్ఏఐ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు ఏటీఎంలు (అడ్వాన్స్డ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్), ఆక్రమణలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్, లే-బైలు, వే సైడ్ అమెనిటీస్, బ్లాక్‌స్పాట్లు, తదితర అంశాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన సమగ్ర అనుసరణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని తప్పని సరిగా నిర్వహించి రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ ఎస్ఇ యుగంధర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, నేషనల్ హైవే పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిపల్లిలో గ్రామకంఠం భూముల కబ్జాపై చర్యలు తీసుకోవాలి : అంబేద్కర్ యువజన సంఘం, సీపీఎం డిమాండ్





**వికారాబాద్ , నేటి శుభోదయ :**
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి 20వ వార్డు, 10వ వార్డు మధ్య ఉన్న గ్రామకంఠం ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్న వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం, సీపీఎం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వికారాబాద్ తహసీల్దార్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 104 సమీపంలో ఉన్న గ్రామకంఠం ప్రభుత్వ భూమిని కొందరు అధికార పార్టీ నాయకుల అండతో ఆక్రమించి, అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలకు చెందిన ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, భూ కబ్జాదారులపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వంగూరి అనంతయ్య, రండ నర్సింలు, పెద్ద రాములు, పరమటి బుచ్చయ్య, రండ రాజు, ఉంగూరి రాములు, రండ చంద్రయ్య, కృష్ణ, నరసింహులు, ఆర్. శ్రీనివాస్, నరేష్, సాయన్న, బాలు, చరణ్, నాగరాజు, శేఖర్, బి. శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటా

- **షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గూడుపల్లి పెంటారెడ్డి నియామకం**



**షాబాద్ , నేటి శుభోదయ :**
రంగా రెడ్డి జిల్లా షాబాద్ మండల యువ నాయకులు గూడుపల్లి పెంటారెడ్డి ని షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ప్రకటిస్తూ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారుఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెంటా రెడ్డి మాట్లాడుతూ ... షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలో క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తూ, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు మండల అధ్యక్ష బాధ్యతలు దక్కడంతో షాబాద్ మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు

## ఫుల్ వీల్స్ రోడ్లపై నడిపితే కఠిన చర్యలు



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ట్రాక్టర్స్ కు ఫుల్ వీల్స్ అమర్చి ప్రధాన రహదారి రోడ్లపై నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏన్కూర్ ఎస్సై సంధ్య అన్నారు. ఏన్కూరు మండల పరిధిలోని లింగన్నపేట గ్రామ ప్రధాన రహదారిపై ట్రాక్టర్స్ కు ఫుల్ వీల్స్ అమర్చి నడిపి రోడ్డు తీవ్రంగా దెబ్బతింటున్నట్లు గుర్తించామని ఆమె తెలిపారు .లింగన్నపేట గ్రామానికి చెందిన కూచిపూడి నరసింహారావు ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించటంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన రహదారులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహిస్తూ దెబ్బ తీయడం చట్ట రీత్యా నేరం అని ఆమె తెలిపారు. ఇకపై ఎవరైనా ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాలకు ఫుల్ వీల్స్ అమర్చి రహదారులపై నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్రిస్టియన్ మైనారిటీల స్వయం ఉపాధి పథకాల దరఖాస్తుల గడువు జూలై 31 వరకు పొడిగింపు

### : జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్

**ఖమ్మం , నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026–27 సంవత్సరానికి అర్హులైన క్రిస్టియన్ మైనారిటీల నుంచి స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువును జూలై 31 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన క్రిస్టియన్ మైనారిటీల నుంచి కుట్టు మిషన్, చిన్న వ్యాపారం, ఈ–బైక్, ఈ–స్కూటీ, మోటార్ బైక్ స్వయం ఉపాధి పథకాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారులు క్రిస్టియన్ మైనారిటీకి చెందినవారై ఉండాలని, పట్టణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.2 లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.కుట్టు మిషన్, చిన్న వ్యాపారం పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య, ఈ–బైక్, ఈ–స్కూటీ, మోటార్ బైక్ పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు.అర్హులైన క్రిస్టియన్ మైనారిటీలు జూలై 31 వరకు tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704003002 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో కోరారు.

## శనిదేవుని అనుగ్రహంతో ప్రకాశిస్తున్న సింగరేణి




**ఖమ్మం, నేటి శుభోదయ :** నవగ్రహాలలో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉన్న శని దేవుని అనుగ్రహంతో సింగరేణి బొగ్గుగనులు ప్రకాశిస్తున్నాయని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. బొగ్గుకు అధిపతి శని అని పేర్కొంటూ శని గ్రహ అనుగ్రహంతో ఇల్లందులో బొగ్గుగనులు 137 సంవత్సరాల చరిత్రను చాటుతున్నాయని, శని గ్రహానికి, బొగ్గుకు గల సంబంధాన్ని ఆయన ఈ పత్రికాప్రతినిధికి తెలియజేశారు. జ్యోతిశాస్త్ర ప్రకారం శని వయసు 100 సంవత్సరాలు. ఇల్లందులో బొగ్గుపుట్టి 137 సంవత్సరాలైంది. అంటే శని వయస్సును మించిపోయింది. ఆయుష్కారకుడైన శని నవగ్రహాలలో అన్నింటిలో వయసులో పెద్దవాడు. జాతకంలో శని శుభుడై బలంగాఉంటే జాతకులకు సంపూర్ణ ఆయుర్దాయమునిస్తాడు. కష్టపడి పనిచేసే వారిని అనుగ్రహించే తత్వం గల శని నలుపురంగుకు అధిపతి. శనిని ఇంగ్లీషులో 'సాటర్న్' అంటారు. సింగరేణి, సాటర్న్, శని అను పదములలో ' ఎస్ ' అనే అక్షరంతోనే ప్రారంభమవుతున్నాయి. శనికి అధిష్టాన దేవుడు సర్వజ్ఞుడైన ఈశ్వరుడు. అందువలననే శనిని శనైశ్చరుడు, శనీశ్వరుడు, మందేశ్వరుడు అని పిలుస్తుంటారు. శనికి ప్రీతికరమైన రోజు శనివారం. ఒక వ్యక్తికి సహజంగా వార్ధక్యం వచ్చినట్లుగానే ఎన్నో దశాబ్దాల పాటు ఇల్లందులో బొగ్గును వెలికి తీయడంవల్ల బొగ్గు నిక్షేపాలు లుప్తమై భూగర్భగనులు మూతపడ్డాయి. శనిదేవుని అనుగ్రహంతో సింగరేణి సంస్థ ప్రగతిపథంలో పయనిస్తూ మరో వందేళ్లపాటు ఉజ్వలమైన భవిష్యత్తుతో అద్భుతమైన విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం. జై సింగరేణి.

## విద్యార్థులపై లాఠీఛార్జ్ ఖండించిన సిపిఎం

### -లాఠీ చార్జ్ చేసిన పోలీసులు వెంటనే సస్పెండ్ చేయాలి





**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా విద్యార్థులు నిరసన చేస్తున్న వారిపై అమానుషంగా లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులు వెంటనే సస్పెండ్ చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏన్కూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ..... సోమవారం ఢిల్లీలో జంతర్ ,మంతర్ వద్ద విద్యార్థిని,విద్యార్థులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే ఆ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులపై కర్కశంగా వ్యవహరిస్తూ పోలీసులు లాఠీచార్జి చేశారని ఆయన అన్నారు.దీనికి ప్రధాన కారణం అయినా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన నీట్ పరీక్ష పత్రాలు అవకతవకలు జరిగాయని, గత 22 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న హంగచుక్క కు మద్దతుగా విద్యార్థులు శాంతియుత నిరసన తెలిపినప్పటికీ పోలీసులు కావాలనే లాఠీ ఛార్జ్ చేసి అమానుష్యంగా వ్యవహరించారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్నారని, ఇలాంటి వాటిని సిపిఎం చూస్తూ ఊరుకోదని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూక్య లక్ష్మ, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు, వెంకటేశ్వర్లు, కాలంగి నాగయ్య, చూడే ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ లో బోనాల పండుగ ప్రత్యేకత వేరు

**ఖమ్మం, నేటి శుభోదయ :** తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక ఈ 'బోనాల పండుగ ' 1853 సంవత్సరంలో ప్లేగు" మహమ్మారిని కొట్టిన అమ్మవారికి కృతజ్ఞతగా ఈ బోనాల పండుగ జరుపుకుంటారు. బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, ఉప్పలమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, నూకాలమ్మ, దేవతలను ఆరాధిస్తూ మహిళలు సంప్రదాయ దుస్తులను ఆభరణాలను ధరించి ప్రకృతి దేవతకు పాలు, బెల్లం, నూనెతో పాటు మట్టికుండ ఇత్తడి దేవత నైవేద్యం వంటకాలు కుండలకు వేపాకులు పసుపు కుంకుమ వెల్ మియన్లు అలంకరించి నైవేద్యం కుండలని తలపై ధరించి దేవాలయాలకు వెళ్లి గాజులు, చీరలతో బోనాలు సమర్పిస్తారు. తెలంగాణ లో ప్రత్యేకించి హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు భారతదేశం తో పాటు తెలంగాణ లోని వివిధ జిల్లాలలో ఆషాడ మాసంలో జరుపుకునే ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్న హిందూ పండుగ జరుపుకుంటారు. ఆషాడ మాసం లో మొదటి ఆదివారం గోల్కొండ కోట వద్ద ఈ బోనం వేడుకలు ప్రారంభమవుతాయి. రెండో ఆదివారం సికింద్రాబాద్లోని ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మూడవ ఆదివారం కట్టమైసమ్మ ఆలయంలో'' మూడో ఆదివారం బాల్కన్గుడాలు పోచమ్మ కట్ట మైసమ్మ చిలకలగూడ లోని దేవాలయాలు దరాబాదు హైదరాబాద్లోని ఓల్డ్ సిటీ లో హరి బౌలీలోని పక్కన మాదన్న దేవాల యం శాలిబండలో ముత్యా లమ్మ దేవాలయాలలో హైదరాబాదులో సికింద్రాబాద్ వివిధ దేవాలయాలు అమ్మవారి బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టి బోనాల పండుగకు అత్యంత ప్రాధాన్యత కల్పించి ఘనంగా నిధులను సమకూర్చడం జరిగింది. తెలంగాణ బోనాల పండుగ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవతీతంగా జరుపుకునేందుకు ప్రాధాన్యత కల్పించడంతో తెలంగాణ జాతీయ పండుగ జరుపుకునే రీతిలో ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ది బోనాల పండుగ సందర్భంగా ఇలాంటి ప్రభుత్వం సెలవు తెలంగాణ ప్రకటించింది అదే అదే ఆనవా




యితీతో ప్రతిష్టాత్మకంగా బోనాలు నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రతిష్టాత్మకంగా బోనాల పండుగ నిర్వహించేందుకు కృషి చేస్తుంద ని అడగటంలో సందేహం లేదు. తెలంగాణ బోనాలు సంప్రదాయబద్ధంగా తెలంగాణ నిర్వహించేందుకు కృషి చేసిన ఏ ప్రభుత్వానైనా అభినందించక తప్పదు. బోనాల పండుగ ప్రత్యేకత ను సంతరించుకోవడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి సేవలు ఎంతైనా అభినందనీయమని చెప్పవచ్చు.


## ప్రతి విద్యాసంస్థలోని యువతను మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయాలి : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ





**ఖమ్మం, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్ ద్వారా యువతకు వివిధ రంగాల్లో అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 14 వేల మంది యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని, ప్రత్యేక నమోదు కార్యక్రమం ద్వారా ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని విద్యాసంస్థలను సందర్శించి ప్రతి విద్యార్థిని మై భారత్ పోర్టల్‌లో నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులను కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.జిల్లా స్థాయిలో యూత్ పార్లమెంట్ నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి పంపాలని, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు భారత పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నిర్వహించే క్విజ్ పోటీల్లో విజేతలకు దేశ సరిహద్దు రాష్ట్రాల పర్యటన అవకాశం లభిస్తుందని, కొన్ని కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రధాన మంత్రిని కలిసే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలపై యువతలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, తదితర ఎనిమిది రకాల పోటీలను జిల్లాలో నిర్వహించాలని సూచించారు. జిల్లా స్థాయిలో విజేతలకు కేంద్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.యువతకు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి ఆదివారాల్లో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, వివిధ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, రక్షణ రంగం, ఇతర వృత్తి రంగాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల సమర్థ నిర్వహణ కోసం సంబంధిత శాఖలతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, అవసరమైన అధ్యయన సామగ్రి, పరీక్షల విధానం, కెరీర్ మార్గదర్శక సమాచారాన్ని సిద్ధం చేసి విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ వెంకట్రామ్ బాబు, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. జ్యోతి , లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎ. రవిప్రసాద్, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కె. రవిబాబు, జిల్లా విద్యాధికారి, జిల్లా యువజన క్రీడల అధికారి టి. సునీల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ రావు, అడిషనల్ డిఎంహెచ్ఓ., సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి -ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 65 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. జిల్లాలో శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన ఓటర్ల సంఖ్య సుమారు 55 వేలు (5 శాతం) ఉండగా, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో సుమారు 85 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సోమవారం ఒక్కరోజే జిల్లాలో 20 వేల మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని, ఇదే వేగంతో పనులు కొనసాగిస్తే రానున్న ఐదు రోజుల్లో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించిన మేరకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) లక్ష్యం మేరకు ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరుకి అందించిన ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో బీఎల్‌వోలు ప్రజలకు సహకరించాలని, ఎన్నికల సంఘం రూపొందించిన అవగాహన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కలూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ మూడో సెమిస్టర్ ఇంగ్లీష్ పుస్తకావిష్కరణ



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన ఆంగ్లం అధ్యాపకులు డాక్టర్ గాయత్రి రచించిన డిగ్రీ మూడో సెమిస్టర్ ఆంగ్ల పుస్తకం ఇంగ్లీష్ ఫర్ మాస్టరీ పుస్తకం ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అధ్యాపకులు రచయిత గాయత్రి ని అభినందించారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు రవి శంకర్, ప్రవీణ్, రామ్ కుమార్ స్వామి, రమేష్, బొంద్యాలు, సావిత్రి, శ్యామల దేవి, మల్లేశం, శ్రీనివాసరావ్, కుతుంబాక కవిత, సూర్యలక్ష్మి , పేరెల్లి శ్రీను, రాజేష్, వెంకన్న, అశోక్ పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఎరువుల కొరత లేదు రైతులు యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవాలి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
యాచారం మండల రైతులందరికీ,తెలియజేస్తున్నాము ఈ వానకాలం 2026 యూరియా ఇతర సబ్సిడీ ఎరువులు అన్ని కూడా ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా నే మన యాచారం మండలంలోనీ సాగు చేస్తున్న రైతులు ఎరువుల కొనుగోలు చేస్తున్నారు.ఎలాంటి ఎరువుల కొరత లేదు. సాగు చేసే అందరు రైతులకు ఎరువులు అందుతాయి.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు. ఇది నిరంతర ప్రక్రియ.ఈ యాప్ గురించి మన యాచారం మండలంలోనీ లైసెన్స్ ఉన్న అందరు డీలర్స్ కు, వాలంటీర్స్, గ్రామ పంచాయతీ సెక్రెటరీస్ కు, మీసేవ, సిఎస్సి సెంటర్ కు,గ్రామసభలో పాల్గొన్న రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఎవరైతే మన మండలం లోని ఎరువులు అవసరమైన రైతులకు ఈ యాప్ పై బుక్ చేసుకోవడం కోసం మన మండలం లోని డీలర్స్ అవగాహన చేసి, ఎరువులు బుక్ చేసుకోవడానికి మాత్రమే సహకారం చేస్తున్నారు.డీలర్స్ కు అవసరమైతే వారు కంపెనీకీ ఇండెంట్ పెట్టుకొని తెచ్చుకోవడానికి అవకాశం వుంది. అలాగే ఈ యాప్ రైతు స్వీయ ధృవీకరణ తోటే ఎరువులు బుక్ చేసుకోవాలి,కానీ లైసెన్స్ ఉన్న డీలర్స్ చెయ్యడానికి లేదు. వాళ్ళు రైతులకు బుక్ చేసుకోవడానికి మాత్రమే సహకారం చేస్తున్నారు. వాళ్ళకి ఎరువుల కంపనీ ద్వారా ఎరువులు తెచ్చుకొనే అవకాశం ఉంది. అలాగే ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిగ్రని సమితి నీ ఏర్పాటు చేయడం జరిగింది.రైతులు ఎరువులను వాళ్ళకి అవసరమైన సాగు చేస్తున్న వరకే తీసుకొన గలరు అలాగే తోటి రైతులకు సహాయం అందించాలని విజ్ఞప్తి.అలాగే ఎలాంటి ఎరువుల కొరత లేదు. ఇది నిరంతర ప్రక్రియ.అలాగే ఇప్పుడు మనకు ఎలి నినో ప్రభావం ఉంది కావున అందరు రైతులు నేలపై తగినంత తడి వుండదు కాబట్టి, నీటిలో కరిగే ఎరువులను పిచికారీ చేసి, మన సాగు చేస్తున్న పంటలను కాపాడు కావాల్సిందిగా మనవి.అలాగే ఈ వానకాలం లో వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చెయ్యాలని విజ్ఞప్తి.ఇంకేమైనా సలహా సూచనలకు మన మండలంలోని వ్యవసాయ శాఖ ను సంప్రదించగలరు.

## రామకృష్ణాపురం రైల్వే గేట్‌కు మోక్షం, ఆర్వోబి నిర్మాణంపై ముందడుగు



**ఖమ్మం, నేటి శుభోదయ :** చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. దానికి తోడు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీలార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్వోబి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ అంశం.. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆమోదం తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గాదె నాగలక్ష్మి , ఉప సర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ ఆర్‌ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్‌ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.--- ఎంపీ వద్దిరాజు కృషి రామకృష్ణాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామస్తులంతా ఏడాది క్రితం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు రవిచంద్ర స్పందించి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా రామకృష్ణాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత గురించి మంత్రికి వివరించారు. ఆ మేరకు కొద్ది రోజులకే రైల్వే మంత్రి స్పందించి ఎంపీ రవిచంద్ర కు లేఖ రాశారు. బ్రిడ్జి నిర్మాణ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, దీనిపై తొందరలో సముచిత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తూ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. ఆ మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిత్వ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం గ్రామస్తులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన వారి ఓట్లు మిస్ కావద్దు



**ఖమ్మం, నేటి శుభోదయ :**
అర్హులైన వారి ఓట్లు మిస్ కాకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కమర్తపు మురళి, ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి కోరారు. మంగళవారం ఖమ్మం నగరంలోని 50వ డివిజన్లో జరుగుతున్న సర్ ప్రక్రియను వారు పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లకు పలు సూచనలు చేశారు. ఒక్కొక్క బూతులో ఎంత పర్సంటేజ్ అయిందో తెలుసుకుని అదే విధంగా ఇంకా ఎవరైనా ఓటర్స్ ఎన్యుమరేషన్ ఫామ్ తీసుకుపోయిన గాని తిరిగి ఇవ్వని వారు ఎవరైనా ఉన్నా డోర్ టు డోర్ తిరిగి అవి కలెక్ట్ చేయవలసిందిగా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంలో బి.ఎల్.ఓల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారికి సహకారంగా తమ పార్టీ బి ఎల్ ఏ సహకారం కూడా గొప్పదన్నారు. స్థానిక డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్లకు ఫారం నింపేందుకు సహాయ సహకారం అందించడం, ఆన్ లైన్ లో 2002 ఓటర్ల వివరాలు అందజేయడంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో 50 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, 50 వ డివిజన్ పార్టీ ఇంచార్జ్ గంగిశెట్టి శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్, డీసీసీ అర్బన్ సెక్రటరీ కోనేటి నారాయణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కు సహాయం అందించాలని విజ్ఞప్తి.అలాగే ఎలాంటి ఎరువుల కొరత లేదు. ఇది నిరంతర ప్రక్రియ.అలాగే ఇప్పుడు మనకు ఎలి నినో ప్రభావం ఉంది కావున అందరు రైతులు నేలపై తగినంత తడి వుండదు కాబట్టి, నీటిలో కరిగే ఎరువులను పిచికారీ చేసి, మన సాగు చేస్తున్న పంటలను కాపాడు కావాల్సిందిగా మనవి.అలాగే ఈ వానకాలం లో వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చెయ్యాలని విజ్ఞప్తి.ఇంకేమైనా సలహా సూచనలకు మన మండలంలోని వ్యవసాయ శాఖ ను సంప్రదించగలరు.

## రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వి.డి.వోస్ కాలనీ క్యాంపస్లో విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహిణ




**ఖమ్మం, నేటి శుభోదయ :**
రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వి.డి.వోస్ కాలని క్యాంపస్లో విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహించారని పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజ నిర్మాణంలో భాగ స్వాములు కావాలని మంచి పౌరులుగా తీర్చి దిద్దబడాలని మన దేశంలోని ప్రజాస్వామ్య విలువలని కాపాడే భాగంగా మంచి నాయకులను రహస్య బ్యాలెట్ విధానంలో ఎన్ను కునేవిదంగా విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కలగటానికి " మాక్ ఎలక్షన్స్ ద్వారా తరగతి లీడర్ను ఎన్నుకును విదానం చాలా ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులందరు ఓటర్ స్లిప్స్ని చూయిస్తూ రహస్య బ్యాలెట్ మాక్సులో ఓటర్ స్లిప్స్ వేయ టం నిజమైన ఎన్నికలు జరుగు విధానంకి ప్రత్యక్ష సాక్షి గా ఉన్నాయని కొనియాడారు. డైరెక్టర్ కె.శ్రీదర్ మాట్లాడుతూ ఇటు వంటి మాక్ ఎలక్షన్స్ నిర్వహించటం వలన ప్రజాస్వామ్య ప్రభుత్వంలో రాజకీయ నాయకుల కష్ట నష్టాలు విద్యార్థులకు తెలియటంతో పాటు మంచి అవగాహన పెంపొందె అవకాశం ఉన్నది అని తెలియ పరిచారు కో– డైరెక్టర్ నీలిమా మాట్లాడుతూ విద్యార్థులకు రహస్య బ్యాలెట్ విద్యానంలో ఎన్నికలు నిర్వహంచటంలో మంచి నాయకత్వలక్షణాలున్న తమ తోటివిద్యార్థుల నుండి ఒకరిని స్కూల్ లీడర్ గా మరియు కో – లీడర్ గా ఎన్నుకోవటం విద్యార్థులకు మంచి బాధ్యతయుత అవకాశాలు వస్తాయని ఇటు వంటి కార్యక్రమాలు మా విద్యార్థులకు నిర్వహించటం మాకు ప్రతేకం గా ఉన్నదని తెలియజేశారు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యారులను ప్రిన్సిపాల్ టి. గోపాలకృష్ణ, ఎ.ఓ శివకుమారు ఉపాద్యాయులు అభినందించారు.

## అపర భగీరథుడు.. మా భాస్కరుడు రామస్వామి గుట్ట తండా ప్రజలు



**మిడ్జిల్, నేటి శుభోదయ :**
వైరా కు చెందిన న్యూ లిటిల్ ఫ్లవర్ కళాశాల విద్యార్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన నీట్ 2026 ఫలితాల్లో 20 మంది విద్యార్థుల్లో ఎన్ గోపిక అక్షయ ఎం అరుణ అక్షర సిరి యశ్వంత్ ఏంజిల్ విశేష ప్రతిభ కనబరిచి మెడిసిన్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో న్యూఎరా విద్యాసంస్థల చైర్మన్ వి రమణ రావు, కరస్పాండెంట్ డాక్టర్పి భూమేష్ రావు డైరెక్టర్ కుర్ర సుమన్ మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాల స్థాయి నుంచి ఐఐటీనీట్ వంటి జాతీయ స్థాయి పూర్తి పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనుభవాలు అయిన అధ్యాపక బృందం నిరంతర పర్యవేక్షణ ప్రత్యేక శిక్షణ ఫలితంగానే విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. వైరా డివిజన్లో కళాశాల ప్రారంభమైన 5 ఏళ్ల గా ప్రతి సంవత్సరం మెడిసిన్ సీట్లు సాధించే విద్యార్థులను అందిస్తున్న ఏకైక కళాశాలగా న్యూ ఇయర్ న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నిలుస్తోందని వారు గర్వం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భువన ప్రసాద్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి

### : డాక్టర్ రామారావు




**ఖమ్మం, నేటి శుభోదయ :**
డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్, గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి అని జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి,డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి పి సి పి ఎన్ డి టి , (పిసిపిఎన్ డిటి) అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పి సి పి ఎన్ డి టి చట్టం అమలు, స్కానింగ్ కేంద్రాల పనితీరు, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను నిరోధించేందుకు చేపడుతున్న చర్యలు, నమోదిత అల్ట్రాసౌండ్ కేంద్రాల తనిఖీలు, ఫామ్ ఎఫ్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం, చేయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలు, వైద్యులు, సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని నమోదిత అల్ట్రాసౌండ్ కేంద్రాలు ఫామ్ ఎఫ్ రికార్డులను పూర్తిస్థాయిలో, సక్రమంగా నిర్వహించాలని, చట్టంలోని అన్ని నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ద్వారా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత మీటింగ్ ముగిసిన తర్వాత నుంచి అనగా ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి ఇప్పటివరకు మొత్తం 13 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ కోసం వచ్చాయని వీటిలో ఐదు రెన్యువల్ కి సంబంధించినవి, ఇంకా 13 దరఖాస్తులు సవరణల నిమిత్తమై రావడం జరిగింది.ఆడ శిశువు రక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, సమాజంలో బాలికల పట్ల వివక్షకు తావు లేకుండా ప్రతి కుటుంబం ఆడబిడ్డను గౌరవించాలని కోరారు. "బేటీ బచావో – బేటీ పడావో" కార్యక్రమం లక్ష్యాల సాధనకు అన్ని శాఖలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సభ్యులు, డాక్టర్ ఎల్ వేణుగోపాల రెడ్డి, పి ఓ., ఎమ్ హెచ్ ఎన్, డాక్టర్ బిందు శ్రీ పిఓ , డాక్టర్ జి లక్ష్మీనారాయణ డీ ఐ ఓ , డాక్టర్ ఎస్ రేష్మ బేగం ఐఎంఏ ప్రెసిడెంట్, డాక్టర్ బి శ్రీవిద్య అసిస్టెంట్ ప్రొఫెసర్ , డాక్టర్ అరుణాదేవి పిఓ ఎన్సిడి, డాక్టర్ ప్రదీప్ బాబు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఎం దుర్గా డిపిఓ, కే వెంకటేశ్వర్లు డి ఎం ఓ ,మహిళా అండ్ శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎం ఏ) ప్రతినిధులు, రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు, న్యాయ నిపుణులు, జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నెక్కొండ ఎస్సై సస్పెండ్..!

### -ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ సీపీ శ్వేత ఐపిఎస్



**వరంగల్ , నేటి శుభోదయ :**
సివిల్ వివాదాలలో అనధికారికంగా జోక్యం చేసుకుని, రాజీపేరుతో ప్రజలను బలవంతం చేసినందుకు వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సబ్-ఇన్‌స్పెక్టర్ ( ఎస్సై) మహేందర్‌ను పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలోని,నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మహేందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సస్పెండ్ చేశారు. సివిల్ వివాదాలలో అనధికారికంగా జోక్యం చేసుకోవడం,అవినీతి ఆరోపణలు, మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఓ రైతు ఎస్ఐ మహేందర్ విధి నిర్వహణలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఆరోపణలు చేయడం, గొర్లు కొనుగోళ్లకు సంబంధించి ఇద్దరు వ్యక్తు గొర్రెల కొనుగోలు గొడవలో పక్షపాతంతో వ్యవహరించారనే ఫిర్యాదులపై శాఖాపరమైన విచారణ జరిపారు. ప్రాథమిక విచారణలో ఈ ఆరోపణలు రుజువు కావడంతో ఎస్ఐను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ ప్రాథమిక విచారణలో ఆరోపణలకు బలం ఉన్నట్లు తేలడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు తెలుస్తోంది. పోలీస్ శాఖలో క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విధి నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ శ్వేత స్పష్టం చేశారు.ఈ ఘటన పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది.ఇదిలా ఉండగా నెక్కొండ ఎస్సై మహేందర్ మీద గతంలో పలు అభియోగాలు వచ్చిన సంగతి తెలిసిందే.కోర్టు పరిధిలో ఉన్న పౌర వివాదాలలో (భూములు, ఆస్తులు) పోలీసులు జోక్యం చేసుకోవడంపై ఉన్నతాధికారులు మరియు హైకోర్టు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి. ఇటువంటి చర్యలకు పాల్పడే సిబ్బందిపై శాఖాపరమైన విచారణలు జరిపి కఠిన చర్యలు తీసుకుంటున్నాం అని సిపి అన్నారు.రక్షణ శాఖలో పారదర్శకత పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలు ఉంటాయని, విధి నిర్వహణలో సత్యం, నిజాయతీ లేకపోతే, అలసత్వం ప్రదర్శించే వారిపైనా నిఘా వ్యవస్థ పతనం ముమ్మరం అవుతుంది అలాగే దర్యాప్తులో వెలుగుచూసిన పలు సంచలన అంశాల ఆధారంగానే ఈ తక్షణ చర్యలు తప్పవని సిపి హెచ్చరించారు.

## ముంగనూరు ప్రభుత్వ భూములను పరిరక్షించాలి



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :**
ఇబ్రహీంపట్నం,నియోజకవర్గం:తుర్కయమజల్ మున్సిపాలిటీ పరిధిలోని ముంగనూరు గ్రామంలో ప్రభుత్వ భూముల అక్రమ మార్పిడి, రికార్డులలో అక్రమ మార్పులు, నిషేధిత జాబితా నుంచి తొలగింపు, ప్రైవేటు వ్యక్తుల పేర్లపై నమోదులు జరిగినట్లు అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లు ఈసీ,ధరణి/భూ భారతి వివరాలు మరియు పత్రికా కథనాల ఆధారంగా తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని మాజీ ఎంపీ,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు.ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించి, ముంగనూరు గ్రామంలోని సర్వే నంబర్లు 44/2, 44/4, 44/5 వాటి సబ్‌డివిజన్లు (44/6, 44/8, 44/9, 44/10, 44/11)★★లో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రంలో ప్రధానంగా:ప్రభుత్వ భూములపై జరిగిన పాస్‌బుక్ సవరణలు, రీ-నంబరింగ్, ఎన్ ఏఎల్ ఏమార్పిడులు, రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ చేపట్టాలని,అక్రమంగా జరిగిన పట్టాలు, రిజిస్ట్రేషన్లు, ఎన్ ఏఎల్ ఏఅనుమతులను రద్దు చేయాలని,సంబంధిత భూములను తిరిగి నిషేధిత జాబితాలో చేర్చి ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలని,బాధ్యులైన రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత అధికారులపై శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,విచారణ పూర్తయ్యే వరకు ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు, అభివృద్ధి పనులు, మూడో వ్యక్తికి హక్కుల బదిలీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడకూడదని, ప్రజల ఆస్తులను కాపాడేందుకు పారదర్శక విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని డా. బూర నర్సయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్,బోసుపల్లీ ప్రతాప్, కొత్త రాంరెడ్డి గారు, బచ్చుగళ్ళ రమేష్,కొండ్రు పురుషోత్తం, లక్ష్మీపతి ,అశోక్ , గణేశ్ గౌడ్ , శ్రీదేవి జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## రైతుసేవే పాల్వంచ సొసైటీ పాలకవర్గం ధ్యేయం

### : సొసైటీ అధ్యక్షులు కొత్వాల



**పాల్వంచ, నేటి శుభోదయ :**
రైతుల సేవే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తున్నదని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డి.సి ఏం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం పాలకవర్గం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ 2025-26 సం॥లో రబీ సీజన్ లో పాల్వంచ, ప్రభాతనగర్, కారేగట్టు, సోములగూడెం, సంగం (ఐదు) ధాన్యం కోనుగోలు కేంద్రాల ద్వారా 314 మంది రైతులనుండి సుమారు 5.90 కోట్ల విలువ గల 25 వేల క్వింటాళ్ళ ధాన్యం రైతుల ద్వారా కోనుగోలు చేశామన్నారు. మొక్కజొన్న పంటకుగాను ఉల్వనూరు కేంద్రం నుండి రైతుల ద్వారా 4.25 కోట్ల విలువగల 17.725 క్వింటాళ్ళ మొక్కజొన్న కొనుగోలు చేశామన్నారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎకరానికి 12 వేల రు॥లు రైతు భరోసా పైకం రైతులు పొందారన్నారు . రైతులకు ఆన్లైన్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నా మన్నారు. ప్రభుత్వం సూచించిన వరి విత్తనాలను పంటగా వేసి ప్రభుత్వం ద్వారా క్వింటాకు 500 రూపాయల బోనస్ పొందాలన్నారు. రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, రెన్యువల్ చేయించుకోవాలని, తద్వార ప్రభుత్వం 3 శాతం వడ్డీ రాయితిని పొందాలన్నారు. మండలం లోని రైతులు సొసైటీ ద్వారా జరిగే పథకాలను పొంది, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసుదన్ రావు, భూక్యా కిషన్, సీ.ఈ.వో. జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను విస్మరిస్తున్న పాలకులు




**ఖమ్మం, నేటి శుభోదయ :**
కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని, సామాన్యుల కంటే కార్పొరేట్ శక్తుల పట్ల సానుకూలత ప్రదర్శిస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మోడీ సర్కార్ ప్రజల గురించి ఆలోచించడం లేదని పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని స్థితికి ప్రభుత్వ చర్యలు నెట్టివేస్తున్నాయన్నారు. సిపిఐ ప్రజా సంఘాల సంయుక్త -సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. బిజి క్లెమెంట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగ సబ్సిడీలను ఎత్తివేసి వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ పరిధిలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. -రసాయనిక ఎరువులపై సబ్సిడీ ఎత్తివేత, ఇతర దేశాల నుంచి జీరో ట్యాక్స్ తో వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి కార్పొరేటీకరణలో భాగంగానే =జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అంబానీ, అదానీ తప్ప వేరే సమూహాల గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదని వారి కనుసన్నల్లోనే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జీ రాం జీ పథకాన్ని తీసుకు వచ్చారని అదే క్రమంలో నాలుగు లేబర్ కోడ్స్ను అమల్లోకి తెచ్చారని -ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కూడా ప్రజలకు ఇచ్చిన హామీల గురించి పట్టించుకోవడం లేదని హేమంతరావు తెలిపారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. ఆగస్టు -ఆరు నుంచి 15 వరకు ఖమ్మం జిల్లాలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రజా -సంఘాల సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, అజ్మీర రామ్మూర్తి పాల్గొన్నారు.

## అభివృద్ధి ముసుగులో వినాశనం, అవినీతి

### : ప్రభుత్వంపై లింగాల కమల్ రాజు ధ్వజం



**మధిర, నేటి శుభోదయ :** మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పేరిట విధ్వంసం, తీవ్ర స్థాయిలో అవినీతి జరుగుతోందని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులతో కలిసి మధిరలోని వైరా ఏరు ఒడ్డున నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై, స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై విమర్శలు గుప్పించారు. అభివృద్ధి నిర్మాణాలు చేపట్టేటప్పుడు నిబంధనల ప్రకారం క్వారీ లేదా నిర్ణీత ప్రాంతాల నుంచి మెటీరియల్ తీసుకు రావాలని. కానీ, కాంట్రాక్టర్లు స్థానిక ఏట్లో నుంచే అక్రమంగా మట్టి, ఇసుకను జేసీబీలతో తోడుతూ నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్నారని ఆరోపించారు. రైల్వే బ్రిడ్జ్, సాధారణ బ్రిడ్జిలకు అతి సమీపంలో కొన్ని వందల ట్రిప్పుల ఇసుక, మట్టి తోడేయడం వల్ల భవిష్యత్తులో బ్రిడ్జిల ఉనికికే తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. వాల్ నిర్మాణం కోసం పట్టా భూములు కోల్పోయిన రైతులకు ఎంతవరకు పరిహారం ఇస్తారో స్పష్టత ఇవ్వకుండా, అడ్డగోలుగా లాభాలు, కమిషన్ల కోసమే ఈ పనులు చేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మధిరలో నీటి నిల్వలు పెంచేందుకు, భూగర్భ జలమట్టం పెంచేందుకు కోట్లాది రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మించారని తెలిపారు. దానివల్ల మధిరలో తాగునీటి ఎద్దడి తీరిందని, అలాంటి చెక్ డ్యామ్‌ను జేసీబీలతో కూల్చివేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. చట్టపరమైన నిబంధనలు పక్కనపెట్టి కాంట్రాక్టర్లకు ఊడిగం చేస్తున్న అధికారులకు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.గత 75 ఏళ్ల కాలంలో చూడని అవినీతిని, అరాచకాన్ని ఈరోజు మధిరలో చూస్తున్నామని, చెక్ డ్యామ్‌కు కానీ, ప్రజల ప్రయోజనాలకు కానీ భంగం వాటిల్లితే బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదని, ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు.వైరా ఏటి ఒడ్డున జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి తోడేసే జేసీబీలు, లారీలను వెంటనే నిలిపివేయాలని, పనుల నాణ్యతపై మైనింగ్, ఏడీ అధికారులు వెంటనే క్షేత్రస్థాయికి వచ్చి తనిఖీలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతలా భవాని పండుగ వేడుకలు

**మధిర, నేటి శుభోదయ :**
బంజారా సమాజ ఆరాధ్య దైవమైన శ్రీ సీతలా భవాని పండుగను మండల పరిధిలోని వంగవీడు తండాలో మంగళవారం భక్తిశ్రద్ధలతో,సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు.బంజారా సంప్రదాయం ప్రకారం ఆషాఢ మాసంలో తొలకరి వర్షాలు కురిసి వ్యవసాయ పనులు ప్రారంభమైన అనంతరం ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీ. గ్రామంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు శ్రీ సీతలా భవాని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, మొక్కుబడులు, సంప్రదాయ ఆచారాలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ బంజారా వేషధారణలో భక్తి గీతాలు ఆలపించగా, పురుషులు డప్పు వాయిద్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ శ్రేయస్సు, వ్యవసాయాభివృద్ధి, ప్రకృతి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పండుగలో



తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను విజయవంతంగా నిర్వహించారు..

## అభివృద్ధిని అడ్డుకోవడమే బీఆర్ఎస్ లక్ష్యం

**మధిర టౌన్, నేటి శుభోదయ :**
మధిరలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారనికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ మండిపడ్డారు. మంగళవారం మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూమధిర బ్రిడ్జికి సుమారు 200 మీటర్ల దూరంలో వైరా నది లో పేరుకుపోయిన మట్టిదిబ్బలను తొలగించే పనులు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భాగంగా సాంకేతిక నిపుణుల సూచనల మేరకే జరుగుతున్నాయని తెలిపారు. నది ప్రవాహం సజావుగా కొనసాగేందుకు, నిర్మాణ పనులు సురక్షితంగా పూర్తి కావడానికి ఈ పనులు అత్యంత అవసరమని చెప్పారు. ప్రతి చిన్న అభివృద్ధి పనిని కూడా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని లక్ష్యంగా చేసుకుని విమర్శించడం బీఆర్ఎస్ నాయకుడు కమల్ రాజ్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయ లబ్ది కోసం అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల మేరకే వైరా నది నుంచి వినియోగిస్తున్నారని, నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను అక్కడే ఉపయోగిస్తున్నారే తప్ప ఎలాంటి అక్రమ ఇసుక తరలింపు జరగడం లేదని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా ప్రజలను



తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మధిర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ప్రతి పనిలోనూ అడ్డంకులు సృష్టిస్తూ చౌకబారు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల కోసం జరుగుతున్న అభివృద్ధి పనులపై బురదజల్లడం వల్ల అభివృద్ధి ఆగదని, ప్రజలు కూడా ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మధిర అభివృద్ధి కోసం నిరంతరం కట్టుబడి పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైరా మండలం లో ఉన్నత పాఠశాలలో సోషల్ అడిట్ కమిటీ విచారణ

**వైరా, నేటి శుభోదయ :**
రాష్ట్ర వ్యాప్తం గా విద్యాశాఖ లో జరుగుతున్న సోషల్ ఆడిట్ లో భాగం గా వైరా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో మంగళవారం సోషల్ ఆడిట్ ప్రారంభమైంది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నియమించిన సోషల్ ఆడిట్ కమిటీ సభ్యులు సంపత్, చైతన్య కుమార్ తొలి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి గరకపాడు కాంప్లెక్స్ పరిధిలోని గరికపాడు, సిరిపురం (కెజి) ఉన్నత పాఠశాలలు అలాగే గవర్నమెంట్ హై స్కూల్ వైరా,రెబ్బవరం క్లస్టర్స్ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సోషల్ ఆడిట్ నిర్వహించబడుతుంది. ఈ ఆడిట్ లో పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగం, భౌతిక సౌకర్యాలు, విద్యుత్ తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, ప్రయోగశాలలు, డిజిటల్ పరికరాల వినియోగం, క్రీడా సామగ్రి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆడిట్ కమిటీ విచారించింది. సోషల్ ఆడిట్ అనంతరం సమగ్ర నివేదికను రాష్ట్ర పాఠశాల



విద్యాశాఖకు సమర్పించనున్నారు. ఆడిట్ కమిటీ సభ్యులు చైతన్య కుమార్ మాట్లాడుతూ అందరు ప్రధానోపాధ్యాయులు సోషల్ ఆడిట్‌కు సంబంధించిన రికార్డులు, నివేదికలు, ధ్రువపత్రాలు, మెటీరియల్, స్టాక్ రిజిస్టర్స్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు, గన్నవరం గ్రామ సర్పంచ్ యేసు , వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల ధారాదత్తంపై భగ్గుమన్న బీజేపీ



**ఖమ్మం, నేటి శుభోదయ :** సత్తుపల్లి మండలం బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల కేటాయింపుల్లో జరిగిన భారీ కుంభకోణంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో భగ్గుమంది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేసిన అత్యంత విలువైన పారిశ్రామిక భూములను పొరుగు రాష్ట్రానికి చెందిన ప్రైవేటు సంస్థకు కారుచౌకగా ధారాదత్తం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీజేపీ శ్రేణులు కదం తొక్కాయి. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లి, ఈ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దివాకర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక రైతులు పండించే పత్తి, మిర్చి, మామిడి వంటి వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు చేసి వారికి గిట్టుబాటు ధర కల్పించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ ఫుడ్ పార్క్ లక్ష్యాన్ని పాలకులు తుంగలో తొక్కారని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన' పథకం కింద మంజూరైన సుమారు రూ. 50 కోట్ల నిధులతో ఈ ఫుడ్ పార్క్‌ను అభివృద్ధి చేశారని, కానీ ఇప్పుడు ఆ ఫలాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపక్ నెక్స్ జెన్ అనే ఆక్వా ప్రాసెసింగ్ సంస్థకు అప్పనంగా కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ఎకరాకు రూ. 51 లక్షలుగా ఉన్న భూమి ధరను, కేవలం ఈ సంస్థకు మేలు చేయడం కోసం నిబంధనలకు విరుద్ధంగా రూ. 25 లక్షలకు తగ్గించి ఏకంగా 72 ఎకరాలను కేటాయించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.బహిరంగ మార్కెట్లో ఫుడ్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ఎకరా భూమి విలువ రూ. 50 లక్షల నుంచి రూ. 75 లక్షల వరకు పలుకుతోందని, ఆశ్చర్యకరంగా ఇదే దీపక్ నెక్స్ జెన్ సంస్థ ఫుడ్ పార్క్ పక్కనే రహదారి సౌకర్యం కోసం ఒక ప్రైవేట్ రైతు వద్ద ఎకరా భూమిని ఏకంగా రూ. 75 లక్షలకు కొనుగోలు చేసిందని కోటేశ్వరరావు గుర్తుచేశారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద అంత భారీ ధరకు భూమి కొన్న సంస్థకు, ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన ఫుడ్ పార్క్ భూమిని మాత్రం ఇంత తక్కువ ధరకు అమ్మి ప్రజాధనాన్ని బహిరంగంగా లూటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లాలో సాగు అంతగా లేని రొయ్యలు, చేపల దాణా పరిశ్రమకు పెద్దపీట వేయడం వల్ల స్థానిక రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తక్షణమే ఈ అక్రమ భూ కేటాయింపులను రద్దు చేయాలని కలెక్టర్‌కు అందించిన వినతిపత్రంలో బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ భారీ అవినీతిపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ , సీబీఐ ద్వారా సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అలాగే ప్రాజెక్టు పెట్టుబడులు, నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, గతంలో బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సైతం ఈ వ్యవహారంపై కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు ఫిర్యాదు చేశారని, అవసరమైతే ఈ పోరాటాన్ని ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్తామని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, నరుకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణరక్షణ నైపుణ్యాలపై విద్యార్థినులకు సీపీఆర్, బీఎల్ఎస్ శిక్షణ



**శామీర్‌పేట,**
**నేటి శుభోదయ :**
జాతీయ బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్), కార్డియోపల్మనరీ రీసస్సిటేషన్ (సీపీఆర్) దినోత్సవాన్ని పురస్కరించుకుని జగద్గిరిగుట్ట శామీర్ పేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినులకు ప్రత్యేక ప్రాయోగిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ట్విన్ సిటీస్ శాఖ), యశోద ఆస్పత్రి–హైటెక్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సీపీఆర్, బీఎల్ఎస్ విధానాలు, ఛెస్ట్ కంప్రెషన్స్, ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్ (ఏఈడీ) వినియోగంపై ప్రత్యక్షంగా శిక్షణ అందించారు.ఈ సందర్భంగా అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. గీత మాట్లాడుతూ విద్యతో పాటు జీవన నైపుణ్యాలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. వి. స్రవంతి అత్యవసర సమయాల్లో సమయస్ఫూర్తితో స్పందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా. కె. అనిత మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ప్రాణరక్షకుడిగా తీర్చిదిద్దడమే ఈ శిక్షణ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.21ఎస్ ఎమ్ పి టి 1 విద్యార్థులకు సి పి ఆర్ విధానాన్ని నేర్పిస్తున్న వైద్యులు

# 200 డీఏపీ బస్తాలు పట్టుబడ్డాకే కదిలిన వ్యవసాయ శాఖ..!







**చిన్నంబావి, నేటి శుభోదయ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని వెల్లటూర్ గ్రామంలో వెలుగుచూసిన అనుమానాస్పద డీఏపీ ఎరువుల వ్యవహారం రైతుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. రైతుల అప్రమత్తతతో డీసీఎం వాహనం (TS 05 UE 6751)లో తరలిస్తున్న సుమారు 200 డీఏపీ బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైతుల సమాచారం మేరకు గద్వాల – కర్ణాటక ప్రాంతం నుంచి తీసుకొచ్చిన డీఏపీ నాణ్యతపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన రైతులే అధికారులను అప్రమత్తం చేయడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని వ్యవసాయ శాఖ ఏడీ తెలిపారు.అయితే ఈ ఘటనతో వ్యవసాయ శాఖ పనితీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇంత పెద్ద మొత్తంలో అనుమానాస్పద ఎరువులు ఎలా చేరాయి? వాటి సరఫరా వెనుక ఎవరు ఉన్నారు? క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఏమి చేస్తున్నారు? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.మండల వ్యవసాయ అధికారి (ఏవో) డాకేశ్వర్ గౌడ్‌కు రైతులు, విలేకర్లు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదని ఆరోపిస్తున్నారు. ఎరువుల దుకాణాల తనిఖీలు, లైసెన్సుల పరిశీలన, ధరల నియంత్రణ వంటి అంశాల్లో పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమే అక్రమాలకు అవకాశం కల్పిస్తోందని రైతులు అంటున్నారు.వ్యవసాయ సీజన్‌లో రైతులు నాణ్యమైన ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వేళ ఇలాంటి ఘటన బయటపడటం ఆందోళన కలిగిస్తోంది. ఒక డీఏపీ బస్తాను రూ.1,550కు విక్రయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఒకవేళ పరీక్షల్లో ఎరువులు నాసిరకం లేదా నకిలీవని తేలితే వేల ఎకరాల్లో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుమానాస్పద డీఏపీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అమ్మ నగర్ బ్రిడ్జితో దూరభారం తగ్గుతుంది



**నిజామాబాద్ , నేటి శుభోదయ :** నూతన వంతెన నిర్మాణంతో నిజామాబాద్ రూరల్ – పట్టణం మధ్య దూరాభారం తగ్గుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని అమ్మ వెంచర్ సమీపంలో నిర్మించిన వంతెనను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నగరంలోని 4వ డివిజన్ నుంచి 22వ డివిజన్ లోకి వెళ్లేందుకు బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ప్రధానంగా విద్యాలయాలను,మార్కెట్ కు,ఇతర పనుల నిమిత్తం వచ్చే వారికి దూరభారం తగ్గుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,మేయర్ ఉమారాణి,బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్,స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రత్యేక సవరణను పారదర్శకంగా నిర్వహించాలి



**శామీర్‌పేట నేటి శుభోదయ :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అలియాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ అన్నారు. మంగళవారం అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్, మజీద్‌పూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పార్టీ కోఆర్డినేటర్ సురకంటి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ తీరును పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా, ఎవరూ అన్యాయంగా తొలగించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు కావడంతో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సామల జశ్వంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ ఏళ్ల మల్లేష్, బోయిని సాయికుమార్, గోలిపల్లి నాగమల్లారెడ్డి, గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, అబ్బాగౌని వినోద్ గౌడ్, పల్లె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం



**మంథని/పెద్దపల్లి, నేటి శుభోదయ :** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో పర్యటించిన ఆయన పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయాలు, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, సింగరేణి భూములు, మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు.గుండారం ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు తప్పనిసరిగా అలవడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను పరిశీలించి విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని సూచించారు.కమాన్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయంలో మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి ఆగస్టు 1 నుంచి కొత్త భవనం నుంచే సేవలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.పెంచికల్‌పేట్‌లోని సింగరేణి భూముల సమస్య పరిష్కారం కోసం సమగ్ర భూ సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, వ్యాక్సినేషన్ విభాగాన్ని పరిశీలించి ఆసుపత్రి పనితీరు మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, స్టాప్ డయేరియా, ఎన్‌సీడీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.రామగిరిలో నిర్మాణంలో ఉన్న నూతన తహసీల్దార్ కార్యాలయ పనులను గడువులోగా పూర్తి చేయాలని, మేడిపల్లి ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్‌కు ఫెన్సింగ్, అప్రోచ్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.ఈ పర్యటనలో కమాన్పూర్ తహసిల్దార్ వాసంతి, రామగిరి తాసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజారాణి,ఈఈ పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు వరలక్ష్మి , జగదీష్, రామగిరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్ క్యాంప్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్






**నిజామాబాద్ , నేటి శుభోదయ :** మంగళవారం నిజామాబాదు నగరంలో బ్రిడ్జి గ్యాప్ హాస్పిటల్,ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్,మేఘన డెంటల్ హాస్పిటల్,లెజిట్ దయాగ్నొస్టిక్స్ వారి సౌజన్యంతో పోలీస్ శాఖ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును పోలీస్ కమిషనర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...."పోలీస్ ఉద్యోగం అనేది ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండే అత్యంత బాధ్యతాయుతమైన సేవ.ఈ విధి నిర్వహణలో పోలీసులు అనేక రకాల శారీరక,మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటారు.అసమయ భోజనం,నిద్రలేమి,నిరంతర విధులు,ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.అందువల్ల ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కూడా విధి నిర్వహణలో భాగంగానే భావించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.క్యాన్సర్ అనేది ముందస్తుగా గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయగలిగే వ్యాధి.అవగాహన లోపం,నిర్లక్ష్యం వల్ల చాలామంది ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తుంటారు.ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా చికిత్స విజయవంతం కావడమే కాకుండా ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చు.అందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం.పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బ్రిడ్జ్ గ్యాప్ హాస్పిటల్,ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్,మేఘనా డెంటల్ హాస్పిటల్,లెజిట్ డయాగ్నొస్టిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్ ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం.ఈ కార్యక్రమంలో వైద్యులు అత్యాధునిక పద్ధతులతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,క్యాన్సర్ లక్షణాలు,నివారణ చర్యలు,జీవనశైలిలో పాటించాల్సిన జాగ్రత్తలపై విలువైన సూచనలు అందించడం అభినందనీయం.ప్రతి పోలీసు సిబ్బంది ధూమపానం,పొగాకు,గుట్కా,మద్యపానం వంటి ఆరోగ్యానికి హానికరమైన అలవాట్లకు దూరంగా ఉండాలి.సమతుల్య ఆహారం తీసుకోవడం,ప్రతిరోజూ వ్యాయామం చేయడం,తగినంత విశ్రాంతి తీసుకోవడం,ఒత్తిడిని నియంత్రించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అలవాటు చేసుకోవాలి.ఆరోగ్యవంతమైన పోలీసు సిబ్బందే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరు.అందుకే పోలీసు శాఖలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను అని అన్నారు.ఈ ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన బ్రిడ్జ్ గ్యాప్ హాస్పిటల్,ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్,మేఘనా డెంటల్ హాస్పిటల్ యాజమాన్యాలకు,లెజిట్ డయాగ్నస్టిక్స్,వైద్య బృందాలకు కార్యక్రమ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ తరపున హృదయపూర్వక అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేసారు.ఇట్టి క్యాంపు ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి ఓరల్ చెకప్,చెస్ట్ ఎక్స్ రే,ఆర్.బి.యస్ టెస్ట్,ప్రొటెస్ట్ స్పెసిఫిక్ యాంటీజెన్ టెస్ట్ మొదలగునటువంటి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్,నిజామాబాద్ పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ,ఇందుర్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ దీపిక,అనాలజిస్ట్ డాక్టర్ పనస అరవింద్,సర్జికల్ అనాలజిస్ట్ డాక్టర్ కార్తీక్,ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీంద్రనాథ్ సారీ,అసోసియేట్ ప్రొఫెసర్ మేఘన డెంటల్ కాలేజ్ డాక్టర్ ఆదిత్య తేజ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్)ధరణి కుమార్,(వెల్ఫేర్)సతీష్,రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## నూతన వంతెన అంచనాలను సిద్ధం చేయాలి

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** ప్రజలకు సౌకర్యంగా ఉండేలా నూతన వంతెన నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ సూచించారు.నగరంలోని వినాయక నగర్ నుంచి ఎల్లమ్మ గుట్టకు వెళ్లే దారిలో బాల హనుమాన్ ఆలయం పక్కన గల లో లెవెల్ వంతెనని మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వర్షాకాలం వంతెన వద్ద నీరు చేరి వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు.అలాగే బ్రిడ్జి ఇరువైపులా రోడ్డు దెబ్బ తినడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,తక్షణమే చదును చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన వంతెన నిర్మాణానికి అంచనాలను సిద్ధం చేసి ప్రపోజల్ పెట్టాలని సూచించారు.వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తామని



చెప్పారు.ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్,నాగోల్ల లక్ష్మీనారాయణ,జ్యోతి మురళి,ఏబీవీపీ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
మంగళవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ....ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వేను నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 100% పూర్తి చేయాలని,రాష్ట్రంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్ పని చేయాలని ఆయన అన్నారు.ప్రతి బూత్ లో ఎవరైనా ఎన్యుమరేషన్ ఫారం నింపని వారు ఉంటే ఇంటింటికి వెళ్లి వాటిని పూర్తి చేసే బాధ్యత బూత్ లెవల్ ఏజెంట్ల పైనే ఉంది అని,కావున బూత్ లెవెల్ ఏజెంట్లు తమ బూత్ లో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఫామ్ లు నింపడంలో సహాయం అందించాలని అన్నారు.అదేవిధంగా సూపర్వైజర్లు కోఆర్డినేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ 100% అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు.ప్రస్తుతం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 61 శాతం పూర్తయిందని




దీనిని 100% చేసే విధంగా హెల్ప్ డేస్కులు పెట్టి మరి ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,అర్బన్ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ ఆకుల లలిత,మేయర్ ఉమారాణి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్,రాష్ట్ర కల్లుగీత కార్మిక చైర్మన్ శేఖర్ గౌడ్,పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,నూడా చైర్మన్ కేశ వేణు,జావిద్ అక్రమ్,డిసిసి కార్యవర్గ సభ్యులు డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,కార్పొరేటర్లు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి

**నిజామాబాద్ , నేటి శుభోదయ :**
నిజామాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆయన నగర అభివృద్ధిపై కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ట్రాఫిక్ ఇబ్బందులు,అభివృద్ధి పనులు,తాగునీటి సరఫరా,భూగర్భ డ్రైనేజీ పనులు తదితర అంశాలపై చర్చించి సూచనలు చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నగరంలోని అన్ని ప్రధాన మార్గాలలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని అన్నారు.అవసరమైన చోట వన్ వే అమలు చేయాలని,యూటర్న్ ల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రోడ్డు భద్రత నిబంధనలు పక్కగా పాటించేలా వాహన చోదకులకు అవగాహన కల్పిస్తూ,ట్రాఫిక్ రూల్స్ ను పక్కాగా అమలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు.కాగా,ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయించాలని చెడిపోయిన రహదారులకు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు.ప్రస్తుత వర్షాకాలంలో గుంతల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ఈ పనులకు తక్షణమే చేపట్టాలని సూచించారు.శిథిలావస్థకు చేరిన పురాతన వాటర్ ట్యాంకులను కూల్చి వేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.పూలాంగ్ చౌరస్తా,ఓల్డ్ ఎల్ఐసి చౌరస్తా తదితర ముఖ్య కూడళ్ళ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులకు అవకాశం లేకుండా సర్కిళ్లను వెడల్పు చేయాలని అన్నారు.ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ భవన సముదాయాల



పనులను,కళాభారతి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించి యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయించాలని సూచించారు.తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని,ఎల్లమ్మ గుట్టలో మంచినీటి ట్యాంకును నిర్మించాలని సూచించారు.రింగ్ రోడ్డు ప్రతిపాదనలు రూపొందించాలని ఇంటింటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా వాటి పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నగర మేయర్ ఉమారాణి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,నూడా చైర్మన్ కేశ వేణు,అదనపు కలెక్టర్ భుజంగరావు,అదనపు డీసీపీ శుభం నగ్రాలే,ట్రైనీ కలెక్టర్ సురేష్,డీఆర్ఓ గీత,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తునికి గ్రామంలో ఘనంగా గ్రామసభ

**వర్గల్ , నేటి శుభోదయ :**
సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం తునికి గ్రామంలో సర్పంచ్ కొండగల్ల గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో భాగంగా ప్రస్తుత వాతావరణ పరిస్తితులు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ అధికారులు ఎంపీవో, ఏపీఎం, ఏఈఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ వాతావరణ మార్పుల వల్ల ఏర్పడే 'ఎల్ నినో' ప్రభావం గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ఎల్ నినో వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండి ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం వీబీజీ రామ్ ఉపాధి హామీ పనుల ప్రాధాన్యతను వివరించారు. గ్రామంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు నీటి కుంటల తవ్వకం, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కోరారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకుంటూ భూగర్భ జలాలను పెంచే పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మి కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో రైతులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయాలి.



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు పిలుపు మేరకు జిల్లా కిసాన్ మోర్చా నరుకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కిషన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చావా కిరణ్, ఎల్లారావు, సీనియర్ నాయకులు మందనపు సుబ్బారావు, వీరనాగేశ్వరరావు, బుర్ర శ్రీను, చింత నిప్పు రామారావు, కొండా వెంకన్న, బిచ్చు నాయక్ , సింగరేణి మండల అధ్యక్షులు మల్లేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..


## హైకోర్టులో బహదూర్‌గూడ రైతుల పక్షాన కీలక పరిణామం చోటుచేసుకుంది.

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** గౌరవ హైకోర్టులో బహదూర్‌గూడ రైతుల పక్షాన కీలక పరిణామం చోటుచేసుకుంది.గత మూడు రోజులుగా రైతుల హక్కుల కోసం నిరంతరం న్యాయపోరాటం చేసిన మన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి కృషి ఫలితంగా రైతులకు అనుకూలంగా స్టే లభించిందని శంషాబాద్ టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు.ఈ స్టేను మేము మా విజయంగా భావించడం లేదు.ఇది రైతుల విజయం.వారి హక్కులను కాపాడుకునే పోరాటంలో వచ్చిన తొలి అడుగు మాత్రమే.ఈ పోరాటం ఇక్కడితో ముగియదు.రైతుల భూములను,వారి హక్కులను పూర్తిగా రక్షించే వరకు ఈ న్యాయపోరాటం,ప్రజా ఉద్యమం నిరంతరం కొనసాగుతుందన్నారు.బహదూర్‌గూడ రైతులందరూ ఇదే ఐకమత్యంతో ముందుకు వచ్చి తమ హక్కుల కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు.రైతుల ప్రతి అడుగులోనూ బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు.ఎలాంటి పరిస్థితుల్లోనూ రైతులను ఒంటరిగా విడిచిపెట్టబోమని హామీ ఇచ్చారు.




## గిరిరాజ్ కళాశాలలో జూలై 22న ‘నషా ముక్త్ భారత్ అభియాన్’పై అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ),నిజామాబాద్ క్షేత్ర కార్యాలయం,తెలంగాణ పోలీస్ ఈగల్ ఫోర్స్ సహకారంతో జూలై 22 2026 (బుధవారం) ఉదయం 10:15 గంటలకు నిజామాబాద్‌లోని గిర్‌రాజ్ ప్రభుత్వ కళాశాలలో ★నషా ముక్త్ భారత్ అభియాన్’ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుంది.ఈ కార్యక్రమానికి రీజినల్ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్ (RNCC),ఈగల్ ఫోర్స్ డీఎస్పీ ఎం.సోమనాథం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.మత్తు పదార్థాల దుర్వినియోగం,ముఖ్యంగా యువతలో పెరుగుతున్న నేపథ్యంలో వాటి వల్ల కలిగే శారీరక,మానసిక,సామాజిక,ఆర్థిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంలో యువత,విద్యాసంస్థలు,తల్లిదండ్రులు,పౌర సమాజం చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించనున్నారు.★‘నషా ముక్త్ భారత్ అభియాన్’★ను సామాజిక న్యాయ & సాధికారత మంత్రిత్వ శాఖ 2020 ఆగస్టు 15న దేశంలోని 272 జిల్లాల్లో ప్రారంభించగా,2023 ఆగస్టు 15 నుంచి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించింది.మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించడం,వ్యసనగ్రస్తులకు సహాయం అందించడం,సమాజంలో అవగాహన పెంపొందించడం ఈ అభియాన్ ప్రధాన లక్ష్యాలు.ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు,నార్కోటిక్ డ్రగ్స్‌కు సంబంధించిన చట్టపరమైన అంశాలు,ఆరోగ్యకర జీవనశైలి ప్రాముఖ్యత,ప్రభుత్వ హెల్ప్‌లైన్లు,పునరావాస సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు.అదనంగా,"డ్రగ్ రహిత భారతం సాధించడంలో యువత పాత్ర" అనే అంశంపై గిర్‌రాజ్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించనున్నారు.పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు,ప్రశంసాపత్రాలు ప్రదానం చేయనున్నారు.మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ముఖ్యంగా యువత ఈ ఉద్యమంలో ముందుండి బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ పిలుపునిచ్చింది.



## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ప్రమాదవశాత్తు తో విద్యుత్ షాకు కు గురై ఓ రైతు మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండ పల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన అనంతు వీరయ్య (55) అనే రైతు మంగళవారం పొలం వద్ద మోటార్ స్విచ్ వేసేందుకు వెళ్లాడు. సాగు నీటి సరఫరా కోసం స్విచ్ వేస్తుండుగా ప్రమాదవశాత్తు షాక్ కు గురైయ్యాడు. దీంతో అక్కడిక్కడే రైతు మృతి చెందాడు. మృతుడు కు భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం ను స్తానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ ను నిర్వహిం చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పడమటి శ్రీధర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకు వెళ్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వెల్లడించారు. రాజేంద్రనగర్ డివిజన్లోసమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చూడాలన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్,మాదూరి ప్రభాకర్ రెడ్డి,పిట్టల లక్ష్మణ్ ముదిరాజ్,చెరుకుపల్లి రణదీర్ రెడ్డి,మహమ్మద్ సీరాజ్,బద్దం శ్రీధర్ రెడ్డి,మామిడి సంజీవరెడ్డి,రాము,ధర్మారెడ్డి,సాయి మాలిక్,రడ గడంపల్లి శ్రవణ్,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నార

## ఖమ్మం లో ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కటింగ్, విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గారి జన్మదినోత్సవ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరంటి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఏ ఐ సి సి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ల సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులతో,మండల పట్టణ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ( సర్) ప్రక్రియ జరుగుతున్న సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లు అప్రమత్తంగా ఉండాలని బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి రోజూ ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్నారా తీసుకుంటే తిరిగి ఇచ్చారా లేదా అని తెలుసుకొని సాయంత్రం 05.00 గంటలకు బూత్ లెవెల్ సూపర్ వైజర్ లకు రిపోర్ట్ అందజేయాలని తద్వారా కనెక్ట్ సెంటర్ కు అందజేయాలని అదే విధంగా బూత్ ల వారీగా యాక్టివ్ గా పని చేసిన మొదటి 100 మంది బూత్ లెవెల్ ఏజెంట్లకు రాహుల్ గాంధీ తో ఫోటో సెషన్ నిర్వహిస్తామని అధినాయకత్వం సూచించిందని అన్నారు ఈనాటి నుండి 03-08-2026 వరకు రోజువారి రిపోర్ట్ అందజేయాలని సూచించారు. అదే విధంగా బూత్ లెవెల్ ఏజెంట్లను, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లకు తగు సలహా సూచనలు చేయాలని మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘాల గజ్జెలి వెంకన్న, అధ్యక్షులు సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మొక్కా శేఖర్ గౌడ్,పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు పట్టాభి,పసుపులేటి దేవేందర్,కిలారు అనిల్ కుమార్,కొమ్మినేని రమేష్ బాబు,ప్రభావతిరెడ్డి, హరిత రెడ్డి, ఝాన్సీ,స్వరూప,వినోద, రేణుక, నాగరాజు, కర్నాటి రామారావు,పులిబండ్ల చిట్టిబాబు,కంచర్ల వెంకటనర్సయ్య,మంకెన శ్రీనివాసరావు, హఫీజ్,గంగిశెట్టి ప్రసాద్,చిన్నారావు, అశోక్,సీతారాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఘటన కు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి



**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** ఢిల్లీ ఘటన కు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరసన తెలిపేందుకు వచ్చిన విద్యార్థుల పై లాఠీ చార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగాలు చేయటం సిగ్గు చేటు అన్నారు.ప్రజాస్వామ్యం ను ఖూనీ చేస్తుంద న్నారు. నిరసన తెలిపే హక్కు, లేకుండా చేయాలని చూస్తే కేంద్ర ప్రభుత్వం కు తగిన గుణపాఠం, తప్పదని హెచ్చరించారు. నీట్ పేపర్ లీకేజీ పై దేశ వ్యాప్తంగా నిరసనచేప ట్టారని పేర్కొన్నారు. విద్యార్థుల ఉద్యమాన్ని లాఠీ చార్జీలతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూడటం మూరఖత్వం అన్నారు. విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుదని పేర్కోన్నారు. నీట్ పేపర్ లీకేజీ చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. సరైన దర్యాప్తు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పై లాఠీ చార్జికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ నియామకం



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** నన్ను గుర్తించి శంషాబాద్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి,నరేందర్ కు నా హృదయపూర్వక ధన్యవాదాలు.నాపై నమ్మకం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి,నాయకులకు,కార్యకర్తలకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.ఈ పదవి నా జవాబుదారీతనాన్ని పెంచుతుందని నేను నమ్ముతున్నాను.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి,పార్టీ సిద్ధాంతాలను నిలబెట్టడానికి,ప్రజా సంక్షేమాన్ని నిర్ధారించడానికి,పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటానికి నేను నా శాయశక్తులా నిజాయితీగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.నన్ను ప్రోత్సహించి,అభినందించిన పెద్దలకు,నాయకులకు,పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు,శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.మీ అభినందనలతో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుచిలకమర్రి మహేందర్ ముదిరాజ్ తెలిపారు.

## వలస కూలీలతో స్థానిక కార్మికులకు కరువు



**వరంగల్ , నేటి శుభోదయ :** రాష్ట్రంలో వలస కార్మికులను వారి స్వస్థలాలకు పంపి,స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలని పరకాల పట్టణ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు పసుల అన్నస్వామి ప్రధాన కార్యదర్శి, తాడిశెట్టి మహేందర్ అన్నారు.హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన పరకాల పట్టణ భవన కార్మిక సంఘం అధ్యక్షుడిగా పసుల అన్నస్వామి ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి మహేందర్, ఉపాధ్యక్షులు బొచ్చు రమేష్, ముఖ్య సలహాదారుడు వావిలాల పురుషోత్తం లు తోటి కార్మికులతో కలిసి పరకాల మండల లేబర్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు.భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి దేశంలో ఎక్కడైనా నివసించడానికి, పనిచేయడానికి హక్కు ఉనప్పటికీ, స్థానికులకు ప్రయోజనం చేకూర్చడానికి మరియు వలసలను తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేబర్ అధికారి వినోద్ కుమార్ కు మెమోరాండం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరకాల మండల పట్టణ వలస కార్మికులతో స్థానికులకు పనియేతర లేకపోవడం వలన జీవనోపాధిలేక కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. వలస కూలీలు యజమానుల వద్ద అధిక కూలి రేట్లు తీసుకుంటున్నారు. కావున స్థానిక మేస్త్రీలకు లేబర్ లకు జీవనోపాధి లేకుండా చేయుచున్నారని బతుకుదెరువు కోసం వందలాది మంది భార్య పిల్లలతో పరకాల పట్టణానికి వచ్చి నివాసం ఉంటున్నారు. మేము పనులు ఇప్పిస్తామని మధ్యవర్తులు ఇతర రాష్ట్రాల వలస కూలీలను తీసుకువచ్చి స్థానికులకు పని ఉపాధి లేకుండా మధ్యవర్తులు శ్రమ దోపిడిని చేస్తున్నారని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై త్వరగా అధికారులు స్పందించి స్థానిక భవన నిర్మాణ కార్మికులకు మేస్త్రీలకు లేబర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని. లేనియెడల ఆగస్టు 01 నుండి నిరవధిక సమ్మె చేస్తామని, అలాగే వరుస కూలీలను పని ఆపేస్తామని లేబర్ అధికారికి తెలిపారు.

## తిమ్మాపూర్–గూడూరు రోడ్డు నత్త నడకన పనులు





**షాద్ నగర్ , నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని తిమ్మాపూర్–గూడూరు ప్రధాన రహదారి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రహదారి విస్తరణ మరమ్మతుల పేరుతో పనులు చేపట్టినా కాంట్రాక్టర్ మరియు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు పూర్తికాక రహదారి అస్తవ్యస్తంగా మారిందని సానికులు ఆరోపిస్తున్నారురహదారిపై గుంతలు మట్టి దుమ్ము, నిర్మాణ సామగ్రి పేరుకుపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది వర్షాలు కురిసిన సమయంలో రహదారి మరింత అధ్వానంగా మారి ప్రయాణం ప్రమాదకరంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు ఉద్యోగులు రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సానికులు మండిపడుతున్నారు పనుల నాణ్యతను పరిశీలించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలని రహదారి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారుఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తిమ్మాపూర్–గూడూరు రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు

బుధవారం | హైదరాబాద్
22 - 07 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ



# మంథనిలో వైభవంగా ఆషాఢ బోనాల మహోత్సవం



**మంథని, నేటి శుభోదయ :** ఆషాఢ మాసం తొలి మంగళవారాన్ని పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కాకతీయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి తొలి బోనాలను సమర్పించారు.ఆకట్టుకున్న శోభాయాత్రడివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్, మండల కన్వీనర్ సంతోష్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మెడగొని రాజమౌళి గౌడ్ పర్యవేక్షణలో, కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ ప్రదీప్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ప్రెస్ క్లబ్ కార్యాలయం నుంచి మారగొని సంధ్య శంకర్ గౌడ్ బోనం ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరారు. ముందుగా మంత్రపురి రాజరాజేశ్వర ఆలయంలో పూజలు చేసిన అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి చేరుకున్నారు. డప్పు వాయిద్యాలు, జై ఎల్లమ్మ నినాదాల మధ్య సాగిన శోభాయాత్రలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు, కాకతీయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆధ్యాత్మిక శోభతో అలరారిన ఆలయంఆలయంలో అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్ వేదమంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను మహిళలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యతఈ సందర్భంగా క్లబ్ నాయకులు మాట్లాడుతూ... బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు అంటువ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని అమ్మవారికి కృతజ్ఞతగా బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన పాఠశాల, కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యుల తో పాటు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ పై చేసిన ఆరోపణలను ఖండించిన ఖమ్మం జిల్లా తెలంగాణ ముదిరాజ్ నాయకులు



**ఖమ్మం, నేటి శుభోదయ :** పశు సంవర్ధక శాఖ , మత్స్యశాఖ , క్రీడల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కులగజ్జి తో వ్యవహరించారని చేసిన అనుచిత వ్యాఖ్యలు గంగపుత్ర సంక్షేమ సంఘం శంకర్ చేసిన ఆరోపణలను ఖమ్మం జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు తీవ్రంగా ఖండించారు . ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి కి సంబంధం లేని అంశానికి బాధ్యులు చేస్తూ మంత్రి పదవిని అగౌరవపరుస్తూ వ్యాఖ్యలు చేసిన శంకర్ పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గంగపుత్ర సంఘం వారు కూడా దీనిపై ఆలోచించి కులాల మధ్యన ఐకమత్యం దెబ్బతినకుండా అతని మందలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు . తెలంగాణలో దాదాపు 8 శాతం జనాభా కలిగి బీసీలలో అత్యధిక జనాభా కలిగి ఉన్నటువంటి ముదిరాజులకి తెలంగాణలో ఏకైక ఎమ్మెల్యే ఏకైక మంత్రిగా ఉన్నటువంటి శ్రీహరి పై కులగజ్జి పేరుతో బురద చల్లడం బీసీల ఐక్యమత్యానికి ఇది మాయని మచ్చలాంటిదని , ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేసిన వారు ఆత్మ పరిశీలన చేసుకొని క్షమాపణ చెప్పవలసిందిగా కోరారు . బెస్తవారు గంగపుత్ర, ముదిరాజులు వందల సంవత్సరాలుగా ఒకే కులవృత్తిపై జీవనాధారం కొనసాగిస్తూ కలిసి మెలిసి అన్నదమ్ములు , అక్కచెల్లెళ్లలు గా జీవిస్తున్న కులాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు . మనమంతా బీసీలుగా ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా వెనుకబడి ఉంటున్న మనం ఇకనైనా కులవృత్తుల కాడ కొట్లాటలు మానుకోవాలి భవిష్యత్ తరాల్లోనైనా మార్పును కోరుకుంటూ మేమెంతో మాకంతా అంటూ రాజకీయంగా ఆర్థికంగా ఉన్నతమైన విద్యాపరంగా ఎదగాలి తప్ప ఇలాంటి కులాల మధ్య కొట్లాటలు పెట్టడం మంచిది కాదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య , జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు లు అన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ముదిరాజ్ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు , ప్రధానపు రామనాథం , చిన్నబోయిన వెంకటేశ్వర్లు , చింతల వెంకన్న , బండి కనకయ్య తదితరులు పాల్గొన్నారు .

# ఎనుమాముల మార్కెట్ నుంచి దేశాయిపేట క్రాస్ రోడ్లు అధ్వానం






**వరంగల్ , నేటి శుభోదయ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏనుమాముల మార్కెట్ నందు ఆయా దేశాయిపేట మీదుగా సికేఎం కాలేజీ వరకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారాయి. భారీ వాహనాల ప్రయాణంతో రోడ్లు కుంగిపోయి ఎక్కడ చూసినా గుంతలే కనిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే రోడ్లు చిత్తడిగా మారి రాకపోకలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఏనుమాముల మార్కెట్ నుంచి దేశాయిపేట క్రాస్ రోడ్ (డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం) వరకు ఇరువైపులా తుమ్మచెట్లు,కంకర తేలిన రోడ్లు ఈ రోడ్లపై భారీ వాహనాలు పత్తి, జొన్నలు వడ్లతో కూడిన, భారీ లారీ లోడులతో ఆ మార్గం ద్వారా మార్కెట్ కు తరలిస్తుంటారు. ఈ భారీ వాహనాలతో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. రహదారులపై ఇసుక, మట్టి వాహనాలు వెళ్లడంతో గుంతలు ఏర్పడ్డాయి. ఫలితంగా ప్రయాణికులతో వెళ్లే ఆటోలు, ద్విచక్ర వాహన దారులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.ప్రధానంగా మార్కెట్ నుండి దేశాయిపేట మీదుగా సీకేఎం కాలేజీ వరకు వెళ్లే రైతులు, బాటసారులు, వివిధ పనులపై,మార్కెట్ కు రహదారిపై ద్విచక్ర వాహనాలు నడుపుతూ వెళుతుండగా అనేక సార్లు ప్రమాదానికి గురైన ఘటనలూ ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు.పలు చోట్ల రోడ్డు మొత్తం కుంగిపోయి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.రహదారిపై భారీ వాహనలతో మట్టి తొలగిపోడంతో రోడ్డు మొత్తం ధ్వంసమైంది. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిల్వ ఉండి ప్రమాదాలకు దారి తీస్తున్నాయని ఇప్పటికైనా ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులకు మరమ్మతులు చేసి ప్రజల సౌకర్యం కోసం బీట్ రోడ్ వెయ్యాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి జన్ను అనిల్ కుమార్ మంగళవారం మున్సిపల్ అధికారులను, రోడ్ అండ్ భవన నిర్మాణ అధికారులను, కోరారు.

# హెచ్ సి ఏ లీగ్ లో మైలార్ దేవ్ పల్లి కుర్రాడి ప్రతిభ

## - ఆరు వికెట్లతో మ్యాచ్ ను తిప్పేసిన చరణ్ తేజ్ యాదవ్



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బి డివిజన్ టూ డేస్ లీగ్ అండర్-19 ఛాంపియన్షిప్ లో మైలార్ దేవ్ పల్లికి చెందిన యువకుడు బల్ల చరణ్ తేజ్ యాదవ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు.17 ఏళ్ల వయసులోనే అండర్-19 జట్టులో చోటు దక్కించుకున్న చరణ్ తేజ్ యాదవ్ ప్రస్తుతం లెగ్ స్పిన్ బౌలర్గా అద్భుత ప్రతిభ కనబరుస్తున్నాడు. బి డివిజన్ టు డేస్ లీగ్ ఛాంపియన్షిప్ లో హైదరాబాద్ బ్లూస్ జట్టు పై ఆరు వికెట్లు తీసుకొని కాంటినెంటల్ జట్టును ఒంటి చేత్తో గెలిపించాడు.పదేళ్ల వయస్సు నుంచి క్రికెట్ ఆడటం మొదలు పెట్టిన చరణ్ తేజ్ అనతి కాలంలోనే అద్భుత ప్రతిభ కనబరుస్తూ హెచ్సీఏ అండర్-16, అండర్-17 లకు ప్రాతినిత్యం వహించాడు. మైలార్ దేవ్ పల్లి కి చెందిన ఈ యువ క్రికెటర్ శివరాంపల్లి లోని సెంటర్ ఫర్ క్రికెట్ ఎక్సలెన్స్ (సీ హెచ్ సీ) కోచింగ్ సెంటర్ లో తర్ఫీదు పొందుతున్నాడు. గతంలో జరిగిన హెచ్సీఏ లీగ్లలో సైతం తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో చరణ్ తేజ్ యాదవ్ 10 ఓవర్లు బౌలింగ్ చేసి ఆరు వికెట్లు తీసుకొని కాంటినెంటల్ జట్టును గెలిపించాడు. మ్యాచ్ లో అత్యధిక వికెట్లు తీసి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ ప్రతిభతో హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అందరూ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు కోకాపేట్ డివిజన్ కాంగ్రేస్ అధ్యక్షులుగా అరికే దుర్గేష్ యాదవ్ నియామకం.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** నన్ను గుర్తించి కోకాపేట్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా అరికె దుర్గేష్ యాదవ్ కు బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి ముంగీ జైపాల్ రెడ్డి,బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,క్యాతం అశోక్ యాదవ్ ల ఆశీస్సులతో అప్పగించిన బాధ్యతను తూచా తప్పకుండా నెరవేర్చడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా అధిష్టానం పెద్దలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి,నాయకులకు,కార్యకర్తలకు నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.ఈ పదవి నా జవాబుదారీతనాన్ని పెంచుతుందని నేను నమ్ముతున్నాను.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి,పార్టీ సిద్ధాంతాలను నిలబెట్టడానికి,ప్రజా సంక్షేమాన్ని నిర్ధారించడానికి,పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటానికి నేను నా శాయశక్తులా నిజాయితీగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.నన్ను ప్రోత్సహించి,అభినందించిన పెద్దలకు,నాయకులకు,పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు,శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.మీ అభినందనలతో కోకాపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరికె దుర్గేష్ యాదవ్ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం

## - ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నేటి శుభోదయ :** రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి "టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీ" ని అందజేసింది.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సంక్షేమ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, ముఖ్యమంత్రితో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కుంచెం శ్రీనివాస్, వి. రవి కుమార్, పర్కాల సమ్మయ్య గౌడ్, చౌల్లేటి బ్రహ్మాచారి, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత 'చలో పార్లమెంట్' మార్చ్‌పై పోలీసుల దాడి నిరంకుశ చర్య

### : మల్కాపురం చైతన్య కిరణ్

**వికారాబాద్, నేటి శుభోదయ :**
న్యూఢిల్లీ/వికారాబాద్: దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు నిర్వహించిన శాంతియుత 'చలో పార్లమెంట్' నిరసన కార్యక్రమంపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బి ఆర్ ఎస్ నాయకుడు, యువ చైతన్యం ట్రస్ట్ ఛైర్మన్ మల్కాపురం చైతన్య కిరణ్ తీవ్రంగా ఖండించారు. పోటీ పరీక్షల పేపర్ లీకేజీలు, విద్యా రంగంలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తున్న



విద్యార్థుల గొంతును అణిచివేయడానికి ప్రభుత్వం పోలీసు బలగాలను వినియోగించడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌తో పాటు విద్యార్థి, యువజన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం పాలకుల నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. అక్రమంగా నిర్బంధించిన వారందరినీ తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని, పేపర్ లీకేజీలకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, పౌరులపై దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల హక్కులు, న్యాయం కోసం జరుగుతున్న ఈ పోరాటానికి యువ చైతన్యం ట్రస్ట్, బి ఆర్ ఎస్ పార్టీ పూర్తి మద్దతు కొనసాగిస్తాయని, నిర్బంధించిన నాయకుల విడుదల వరకు తమ పోరాటం కొనసాగుతుందని మల్కాపురం చైతన్య కిరణ్ స్పష్టం చేశారు.

## కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్





**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ఈరోజు (21-07-2026) తెల్లవారుజామున సుమారు 04:15 గంటలకు, కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామ సమీపంలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్ వద్ద జాతీయ రహదారి-161 పై రోడ్డు ప్రమాదం జరిగిందని, ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రోడ్డు పరిస్థితులు, వాహనం వేగం తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను సమగ్రంగా విచారించి, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**వివరాలలోనికి వెళితే :**
మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ జిల్లా, దెగ్లూర్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు MH06AN7306 నంబర్ గల స్కార్పియో వాహనంలో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్తుండగా, డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో డివైడర్‌ను ఢీకొని, హైవే రోడ్డును దాటి సర్వీస్ రోడ్డుపైకి దూసుకెళ్లి బోల్తా పడిందని, ఈ ప్రమాదంలో మహమ్మద్ షామీన్ బేగం (50), మహమ్మద్ అనాబియా తస్కీం (4) ఘటన స్థలంలోనే మృతి చెందగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మహమ్మద్ నదీమ్ (32) మార్గమధ్యలో మృతి చెందాడని, తీవ్ర గాయాలపాలై మహమ్మద్ నవీద్ (28) సంగారెడ్డిలోని వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అలాగే, గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.ఈ ఘటనపై కల్హేర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పరిమిత వేగంలో వాహనాలను నడపాలఅని అన్నారు. దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసేటప్పుడు తగినంత విశ్రాంతి తీసుకుని అప్రమత్తంగా వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

- **ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలి**
- **వైరా తెలంగాణ ఉద్యమ కమిటీ**



**వైరా, నేటి శుభోదయ :**
హైదరాబాద్‌లోని తెలంగాణ అమర జ్యోతి ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో వైరా ఉద్యమకారుల కమిటీ ఆధ్వర్యంలో ఆ కమిటీ అధ్యక్షులు షేక్ పాషా, ఉపాధ్యక్షులు సంపసాల వరదరాజు, కన్నెగంటి హుస్సేన్, ప్రధాన కార్యదర్శి దొంతు నరసింహరావు, కార్యదర్శులు మిట్టపల్లి రాఘవరావు, కాసుల సతీష్, కోశాధికారి ఏలదండి వెంకటేశ్వరరావు, ఆదూరి ప్రేమ్ ప్రసాద్, షైక్ నాగులమీరా సాహెబ్, మేరుగు కృష్ణ తదితరులు పాల్గొని సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, కే కేశవరావులను కలిసి పలు సమస్యలను గుర్తు చేశారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఉద్యమకారులకు సముచిత స్థానాన్ని కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అర్హులైన ఉద్యమకారులందరికీ పారదర్శకంగా గుర్తింపు కార్డులను కల్పించి, వారికి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి గౌరవం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారుల పరిస్థితి ప్రస్తుతం అత్యంత దయనీయంగా మారింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమం కోసం ఇచ్చిన అన్ని హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని, తద్వారా ఉద్యమకారుల త్యాగాలకు గౌరవం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ (వైరా, ఖమ్మం జిల్లా) తరపున కోరుతున్నాము. కమిటీ తరపున ప్రభుత్వానికి సమర్పించిన ప్రధాన డిమాండ్లు ప్రతిపాదనలు, అధికారిక గుర్తింపు కార్డులు, తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించి, వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు (ఐడి కార్డ్స్ ) మంజూరు చేయాలి. గౌరవ వేతనం (పెన్షన్), ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి నెలవారీ గౌరవ వేతనంగా కనీసం రూ 25,000/- అందించాలి. ఒకవేళ ఉద్యమకారుడు మరణిస్తే, వారి కుటుంబంలో ఒకరికి ఈ రూ 25,000/- పెన్షన్ కొనసాగించాలి. అమరుల కుటుంబాలకు సాయం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైన వారి కుటుంబాలకు రూ 25 లక్షల ఆర్థిక సహాయం అందించాలి.ఉపాధి, ఉద్యోగాలు, అమరులైన ఉద్యమకారుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి. ఉచితనివాసవసతి, ఉద్యమకారులందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి, అలాగే ఆ స్థలాల్లో ప్రభుత్వమే పూర్తి వ్యయంతో ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలి..విద్య, వైద్యం, ఉద్యమకారులకు, వారి కుటుంబ సభ్యులకు పూర్తి ఉచిత విద్య, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలి.తక్షణ దహన సంస్కారాల సాయం:-చనిపోయిన ఉద్యమకారుల అంత్యక్రియల (దహన సంస్కారాల) ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ 2 లక్షలు అందించాలి. ఉచిత ప్రయాణ విద్యుత్ సౌకర్యం, తెలంగాణ ఉద్యమకారులకు మహాలక్ష్మి పథకం మాదిరి ఉచితంగా బస్సు, ఉచిత రైలు సౌకర్యం కల్పించాలి. అదే విధంగా ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలి.చట్టబద్ధమైన గుర్తింపు:-పార్లమెంట్, అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి, ఉద్యమకారులను "తెలంగాణ సమరయోధులు"గా అధికారికంగా ప్రకటించాలి. అధికారిక గౌరవం, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఉద్యమకారులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి గౌరవించాలి.తెలంగాణ రాష్ట్రం సిద్ధించిదశాబ్దందాటుతున్నా,ఉద్యమకారుల బతుకులు ఇంకా చీకట్లోనే ఉన్నాయి. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం, ఉద్యమకారుల ఆత్మగౌరవ రక్షణ కోసం మీరు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, మాకు న్యాయం జరిగేలా చూస్తారని ఆశిస్తున్నాము అని తెలిపారు.

## కాంగ్రెస్ హామీ నిలబెట్టుకోవాలి..

### వెంటనే CPS విధానాన్ని రద్దు చేయాలి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే CPS (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు.CPS విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్ సీపీఎస్‌ఈయూ (TSCPSEU) నాయకులు సంగారెడ్డి చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని వెంటనే CPS విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.CPS ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని, వారి సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి బలంగా వినిపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్‌ఈయూ నాయకులు, ఉద్యోగులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు ముక్కలాటలో ఆటలో 16 మందిని అదుపు తీసుకున్న పోలీసు అధికారులు



**సంగారెడ్డి, నేటి శుభోదయ :**
సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్న నేపథ్యంలో, సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 16 మంది వ్యక్తులను సంగారెడ్డి రూరల్ పోలీసులు అదుపులోకి తీసువవడం జరిగింది. సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరుట్ల గ్రామ శివారులో, సర్వే నెం.44లో ఉన్న రామకృష్ణ రెడ్డి ఫామ్‌హౌస్‌లో కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి ప్రభుత్వం నిషేధించిన మూడుముక్కలాట (పేకాట) ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, సంగారెడ్డి రూరల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పంచుల సమక్షంలో పోలీసు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్న 16 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.1,55,080 నగదు, 15 మొబైల్ ఫోన్లు, 52 ప్లెయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి విషయమై సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.444/2026, గేమింగ్ యాక్ట్ సెక్షన్ 3 & 4 కింద కేసు నమోదు చేసి, నిందితులకు భారతీయ నాగరిక భద్రతా సంహిత (BNSS) సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ., పేకాట, జూదం, మట్కా వంటి అక్రమ కార్యకలాపాలు చట్టరీత్యా నేరం. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అలాగే జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంగారెడ్డి జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ : 8712656739 లేదా డైల్ 100 కు సమాచారం అందించవలసిందిగా సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది

**వైరా, నేటి శుభోదయ :**
కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: కట్ల సంతోష్ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తీవ్రంగా ఖండించారు.విద్యా వ్యవస్థలో నెలకొన్న అవకతవకలు, నీట్, జేఈఈ పరీక్షల పేపర్ లీకేజీలు తదితర అంశాలపై పార్లమెంట్‌కు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి రోడ్డుపై ఈడ్చుకుంటూ విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సింది పోయి వారి గొంతును అణచివేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్
చేశారు.దేశ చరిత్రలో ఈ ఘటన ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్న కట్ల సంతోష్, విద్యార్థులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ఈ ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా స్వీకరించి సమగ్ర నివేదిక తెప్పించి, విద్యార్థుల హక్కుల ఉల్లంఘనకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగ



బద్ధ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, బలప్రయోగంతో ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని కట్ల సంతోష్ పేర్కొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసి పట్టండి జీవితానికి భరోసా ఇవ్వండి

## - క్యాచ్ ది రైయిన్ కార్యక్రమంలో కౌన్సిలర్ నిమ్మ తోట శ్రావణి

**వైరా, నేటి శుభోదయ :**
వైరా మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు, ఫిషెస్ కాలనీ "జల్ సంచయ్ జన్ భాగిధారి" (జే.ఎస్.జే.బీ) 3.0కార్యక్రమం. నిర్వహించారు జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలందరూ భాగస్వాములు కావాలిఅని వైరా మున్సిపాలిటీ పరిధి లోని , భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జల్ సంచయ్ జన్ భాగిధారి (జే.ఎస్.జే.బి) 3.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిపౌరుడు తనవంతు బాధ్యతగా పాల్గొనవలసిందిగా కోరారు ఈసందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, వ్యాపారసంస్థలు, స్వచ్ఛందసంస్థలు మరియు యువత అందరూ ఈకార్యక్రమంలో చురుకుగా పాల్గొని వర్షపు నీటిసంరక్షణ చర్యలను చేపట్టాలని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటివృథాను నివారించాలని, భూగర్భజలాలనుపెంపొందించాలని, చెరువులు పరిరక్షించాలని, ప్రతిఇంటిలో వర్షపునీటిసంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలనివిజ్ఞప్తిచేయడమైనది.ప్రతి ఇంటివద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరుగుటకు, భవిష్యత్ తరాలకు తగిన నీటి భద్రత కల్పించుటకు మరియు పర్యావరణ పరిరక్షణకు మనమందరం తోడ్పడవచ్చు.నీటిప్రతిబొట్టుఅమూల్యమైనది. భవిష్యత్తరాలకు నీటిభద్రతను కల్పించాలంటే ప్రతిపౌరుడు బాధ్యతతో వ్యవహరించి నీటిసంరక్షణలో భాగస్వామి కావాలి. ప్రజల సహకారంతోనేఈకార్యక్రమంవిజయవంతమవుతుందని, అందరూ స్వచ్ఛందంగా పాల్గొని "జల్ సంచయ్ జన్ భాగిధారి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనివిజ్ఞప్తిచేయడమైనది.ఈప్రజాఉద్యమాన్నివిజయవతంచేయడానికి. వైరామున్సిపాలిటీతో కలిసి ప్రతిపౌరుడు స్వచ్ఛందంగాపాల్గొని నీటి సంరక్షణకు కట్టుబడి ముందుకు రావలసిందిగా పేర్కొన్నారు.కార్యక్రమం లో కౌన్సిలర్ నిమ్మ తోట శ్రావణి టి పి బి ఓ మల్లేష్ మెప్మా ఆర్ పి విజయలక్ష్మి వార్డు ప్రజలు పాల్గొన్నారు.




# ఇషాన్ అర్విక్ త్వరగా కోలుకుంటాడు

## కిమ్స్ వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారు

**మిడ్జిల్, నేటి శుభోదయ :**
జడ్చర్ల పట్టణానికి చెందిన రాకేష్,శ్రీలేఖ దంపతుల కుమారుడు ఇషాన్ అర్విక్ మెదడు ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ నలభై ఐదు రోజులుగా గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఇషాన్ ను ఇవాళ మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి గారు పరామర్శించారు.తీవ్ర దుఃఖంలో ఉన్న చిన్నారి తల్లితండ్రులను ఓదార్చారు.ఇషాన్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.కిమ్స్ వైద్యులు ఇషాన్ కు అందిస్తున్న చికిత్స గురించి మాజీ మంత్రికి తెలియజేశారు.తల్లితండ్రులు తమ శక్తికి మించి ఇప్పటికే ఖర్చు చేశారని వైద్యుల దృష్టికి తీసుకెళ్లారు.ట్రీట్మెంట్ ఖర్చు గురించి అన్ని విధాల సహరించాలని మాజీ మంత్రి హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు.చిన్నారి ఇషాన్ కోలుకొని,సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతాడని మాజీ మంత్రి ఆకాంక్షించారు. ఇషాన్ కు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని... ఆందోళన వద్దని తల్లితండ్రులకు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి గారు భరోసా ఇచ్చారు.



# మున్నూరు కాపు సంఘం స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**మల్కాజిగిరి, నేటి శుభోదయ :**
ఓల్డ్ మల్కాజిగిరి బాలసరస్వతి నగర్‌లోని మున్నూరు కాపు సంఘం స్థలాన్ని పరిరక్షించి సంఘానికి తిరిగి అప్పగించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం మల్కాజిగిరి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి సంఘం స్థలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల నివేదికను అందజేశారు.గత వారం ఎమ్మెల్యే సూచన మేరకు సంఘం స్థలానికి సంబంధించిన భూమి రికార్డులను మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) నుంచి కోరగా, సోమవారం అధికారులు సంబంధిత నివేదికను సిద్ధం చేశారు. ఆ నివేదికను సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు అందజేయగా, ఆయన రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న మున్నూరు కాపు సంఘం స్థలాన్ని చట్టబద్ధంగా పరిశీలించి సంఘానికి తిరిగి అప్పగించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇందుకోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకులు గిరి రామకృష్ణ, బి. రామకృష్ణ, రాములు, శ్రీకాంత్, నాగరాజు, కిట్టు, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గట్టుఇప్పలపల్లి, శ్రీ బండల గడ్డ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు



**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి పంటలు చల్లగా ఉండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి గ్రామంలోని శ్రీ బండలగడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శ్రీ నవగ్రహ పూజ,యజ్ఞం మరియు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత శుభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి తమ సతీమణి మాధవి తో కలిసి సతీసమేతంగా పాల్గొన్నారు.మంగళవారం ఉదయం 7:00 గంటలకు ప్రారంభమైన ఈ పూజా మధ్యాహ్నం 1:35 నిమిషాల వరకు కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, దేవాలయం కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

## చెరువు కాపాలాదారులను బెదిరించినందుకు

# ముగ్గురు పై కేసు నమోదు

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
చెరువు కాపాలాదారులను చంపుతామని బెదిరించిన కేసులో ముగ్గురు పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఖాసీం తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం చెరువు కు కాపాలాదారులు గా ఉంటున్న బొడ్డయ్య, మస్తాన్, సైదులు, వీరయ్య అనే వారిని చెరువుమాధారం గ్రామానికి చెందిన వై. సైదులు, ఆర్.మధార్, చిన్నతండా కు చెందిన కే.శ్రీను లు అర్ధరాత్రి చెరువు కట్ట వద్ద కు వెళ్లి..కాపాలాదారులను చంపుతామని బెదిరించారు. చెరువు పై కాపాలా ఉండటానికి వీలు లేదని హెచ్చరించారు. చెరువులో వలలు లేకుండా చేస్తామని, వలలను కోస్తామని హెచ్చరించారు. అసభ్యకరంగా తిడుతూ కాపాలాదారులను భయపెట్టారని, అంతే కాకుండా చెరువులోని చేపలను లూటీ చేసేందుకు గ్రామస్తులను ప్రోత్సాహిస్తున్నారని సోసైటీ చైర్మన్ ఖాసిం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్సై పి.శ్రీనివాసరెడ్డి ముగ్గురు పై కేసు నమోదు చేశారు.

# విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, నేటి శుభోదయ**
ఈనెల 23 న రాజేశ్వరపురం లో జరిగే విద్యుత్ వినియోగ దారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ను సద్వినియోగంచేసుకోవాలని నేలకొండపల్లి ఏఈ జీ.రవి సూచించారు. మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... విద్యుత్ వినియోగ దారుల ఫిర్యాదుల పరిష్కారం కోరకు నిర్వహించే సదస్సు లో వినియోగదారులు నేరుగా వారి సమస్యలను తెలియజేయవచ్చునని అన్నారు. గ్రామాలలో ఉన్న సామూహిక విద్యుత్ సమస్యలను కూడ ఫోరం దృష్టికి తీసుకవచ్చి తగిన పరిష్కారం పొందవచ్చునన్నారు. నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాలలోని బచ్చోడు. కూసుమంచి, పాలేరు, రాజేశ్వరపురం, నేలకొండపల్లి సెక్షన్లలోని విద్యుత్ వినియోగదారులు, 'రైతులు పాల్గొనవచ్చునని పేర్కోన్నారు. గురువారం ఉదయం 10:30మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం ను కొనసాగిస్తారని తెలిపారు. ఈ వేదిక కు సీజీఆర్ఎ-1 వరంగల్ చైర్ పర్సన్ జీ.నాగప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, విద్యుత్ వినియోగదారులు, ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో



**మిడ్జిల్, నేటి శుభోదయ :** మండలంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, హరితహారం లక్ష్యాల సాధనకు ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, పాల్గొని మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు

## 23న పంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ఏకశిలా పర్వతంగా ప్రసిద్ధి చెందిన పంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 23న ఆలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానానికి రెండోసారి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.అదే రోజు నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.పంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలు





**నేటిశుభోదయ, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలను గ్రామంలోని బస్టాండ్ లో అభిమానులు నాయకుల సమక్షంలో శలువా తో సన్మానించి,కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనంతరం గట్టు ఇప్పలపల్లి గ్రామంకి విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదగా అజీజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి నాయకులు జి శ్రీనివాసమూర్తి ఎ. అంజయ్య గౌడ్, అంబాజీ, పి అశోక్ బాబు,ఏ.వెంకట్ రెడ్డి,రఘురాములు, భగవాన్ రెడ్డి ,అంజయ్య గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, డేవిడ్, ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి, రాజేందర్ నాయక్, బి నర్సింలు, టి కృష్ణయ్య గౌడ్, ఎం.డి యూసుఫ్, పి . దశరతం, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, మాదాయ పల్లి గ్రామ ఉపసర్పంచ్ చిలుకం ఆంజనేయులు. జి జనార్దన్ రెడ్డి,వద్దే రాజు, పులిజాల విష్ణు, ఎల్.రామకృష్ణ, కే రాజు, ఎల్.రమేష్, ఆఫ్తాబ్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కార్గే జన్మదిన వేడుకలు

### - తలకొండపల్లి మండల అధ్యక్షుడు కాశీ శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రతిపక్ష నేత మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాస శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,,దేశంలోనే బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచి సుదీర్ఘ రాజకీయం అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించి నా కర్గే సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ యాట గీత నరసింహ, మార్కెట్ వైస్ చైర్మన్, గూడూరి భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రఘు రాములు, పిఎస్ సి చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మహిళా సంఘం అధ్యక్షురాలు, రమాదేవి, మార్కెట్ డైరెక్టర్లు అంజయ్య, అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పయవుల రమేష్, మాజీ ఎంపిటిసి జోగు రమేష్, రాములు, డేవిడ్,అవాంఛ నరసింహ రాజు రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్, మీసేవ మల్లేష్ పోతుగంటి గణేష్, పుట్ట పాండు, తిరుపతయ్య, కటిక వెంకటేష్, పోతుగంటి సురేష్, శ్రీను, మైసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి ప్రభాకర్ సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి



**షాద్నగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అంబటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబటి ప్రభాకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "పార్టీకి అంబటి ప్రభాకర్ గారు అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్ఠానం వారికి ఈ బాధ్యతలను అప్పగించింది. వారి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సీనియర్ నాయకులకు అంబటి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబటి ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఐఎన్ టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వన భోజనాలు



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరం చెరుకూరి మామిడి తోటలో నేషనల్ మార్ట్ ఆటో స్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ అన్నోజు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్టియుసి ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఈ వనభోజనాలు ఆటో కార్మికుల ఐక్యతను చాటుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి ఆటో యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వీరారెడ్డి, ఐఎన్టియుసి ఖమ్మం నగర అధ్యక్షులు తోట సైదులు, ఐఎన్టియుసి ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు కట్టకూరి ఉమారావు, ఐఎన్టియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మైస ఆంజనేయులు, ఐఎన్టియుసి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీ, ఐఎన్టియుసి ఖమ్మం జిల్లా కోశాధికారి వైవిబి నాయుడు, ఐఎన్టియుసి ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఐఎన్టియుసి ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే సలీం, ఐఎన్టియుసి ఖమ్మం మోటార్ రంగం నాయకులు పండు, అడ్డా కమిటీ సభ్యులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి : మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ -2 శ్రీనివాసులు




**ఉప్పల్, నేటి శుభోదయ :** రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల భద్రత కోసం తీసుకు వచ్చిన హెల్మెట్ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ –2 శ్రీనివాసులు అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు హెల్మెట్ బ్యాంక్ అనే ఒక సరికొత్త వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చారు. ఉప్పల్ రింగు రోడ్డు లో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ –2 శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై హెల్మెట్ బ్యాంక్ ను ప్రారంభించి వాహనదారులకు హెల్మెట్ లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ పోలీసులకు దొరికితే వారికి జరిమానా వేయకుండా వారి దగ్గర ఉన్న ఏదైనా ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డు వివరాలను నమోదు చేసుకుని పోలీసుల దగ్గర సిద్ధంగా ఉన్న హెల్మెట్ బ్యాంక్ నుండి ఒక హెల్మెట్‌ను వాహనదారుడికి ఉచితంగా అద్దె కు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పోలీసులు ఉచితంగా ఇచ్చిన హెల్మెట్‌ను తీసుకుని వెళ్లిన వ్యక్తి మరుసటి రోజు ఒక హెల్మెట్ సమకూర్చుకొని పోలీసులు ఇచ్చిన హెల్మెట్‌ను మళ్లీ ట్రాఫిక్ పోలీసులకు ఐడీ కార్డు చూపించి తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ కుమార్, ఏసీపీ సంపత్ కుమార్, ఉప్పల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఇనస్పెక్టర్ గోవర్ధన్, ఎస్ఐ మధు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ బండలగడ్డ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నతి

**తలకొండపల్లి, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ బండలగడ్డ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని మంగళ వారం కల్వకుర్తి శాసనసభ్యులు (MLA) కసిరెడ్డి నారాయణరెడ్డి దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన నవగ్రహ పూజ, హోమం,మరియు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి:ఈ కార్యక్రమంలో గట్టు ఇప్పలపల్లి భజన బృందం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి,బండలగడ్డ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజే శారు.అనంతరం భజన బృందం సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సతీమణి ని శాలువాతో ఘనంగా



సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య అన్నప్రసాద వితరణ

**శామీర్‌పేట, నేటి శుభోదయ :**
మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఉదయం అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వ హించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ అన్నదాన కార్యక్ర మాన్ని తూంకుంటకు చెందిన డాక్టర్ శ్రీనివాస్–కళ్యాణి దంపతులు తమ





కుటుంబ సభ్యులు సాయి కిరణ్, ప్రజ్ఞ, రోహిత్‌లతో కలిసి భక్తిపూ ర్వకంగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కె. విష్ణువర్ధన్ రెడ్డి, సృజన సహకారం అందించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, రాజీవ్ రహ దారిపై ప్రయాణిస్తున్న పలువురు భక్తులు కూడా అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రసాద పంపిణీని క్రమబద్ధంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా భక్తులు రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆయురా రోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# టైముకు రాని ప్రభుత్వ ఉద్యోగులు

- మధ్యాహ్నం .. కావొస్తోంది అధికారి ఎక్కడ..?
- ఉద్యోగాలు చేస్తున్నారా?
- లేక జమీందారులా..?
- ఫరూక్ నగర్ ప్రభుత్వ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పరిస్థితి

**షాద్నగర్, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రభుత్వ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యాహ్నం కావస్తున్న అధికారి ఇంకా పత్తాకులేడు.ఇటీవల ఫరూక్ నగర్ సబ్ రిజిస్టర్ అధికారి శ్రీనివాస్ అనారోగ్యంతో సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇన్చార్జిగా షాద్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వికాస్ రెడ్డికి ఇన్చార్జి బాధ్యతలు అప్ప చెప్పారు. అయితే సీనియర్ అసిస్టెంట్ వికాస్ రెడ్డి ఇప్పటివరకు రాకపోవడంతో పలువురు ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకొని మధ్యాహ్నం 12 గంటల వరకు ఉద్యోగానికి రాక పోవడం ఏమిటంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకుని సమయానుకూలంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునేవారు ఇతర



పనులపై వెళ్లిపోవాలనుకునేవారు ఈ సార్ కోసం ఎదురుచూస్తు న్నారు. ఉదయం 10:30 గంటలకు మొదటి స్లాట్ రిజిస్ట్రేషన్ జరగాలి వికాస్ రెడ్డి మాత్రం నుండి 11 : 45 వరకు కార్యాలయా నికి చేరుకోలేదు.. ఇప్పుడే దర్జాగా వచ్చి 12 గంటలకు ఆయన మొదటి స్లాట్ స్టార్ట్ చేస్తారు.. వీళ్లు అధికారుల లేక జమీందారుల అర్థం కావడం లేదని ప్రజలు గునుగుతున్నారు.

# అపోహలు వీడి హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలి

## : వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్

**వికారాబాద్, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని, ఎలాంటి అపోహలకు గురికాకుండా విద్యా ర్థినులు ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ సూచించారు.కుల్కచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాఠశాల విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తు రక్షణ కల్పిం చడంలో ఈ వ్యాక్సిన్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని 176 మంది విద్యా ర్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించినట్లు పేర్కొన్నారు. వ్యాక్సిన్‌పై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారా లను నమ్మకుండా, తల్లిదండ్రులు మరియు విద్యార్థినులు అవ



గాహనతో ముందుకు వచ్చి టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ రాంనర్సయ్య, సూపర్వైజర్ యాదమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకట్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితుడు అతడేనా..?

**ఖమ్మం, నేటి శుభోదయ :** విడిఓస్ కాలనీలో పదుల సంఖ్యలో శునకాలను హత మార్చిన ఘటన సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై జంతు ప్రేమికులు స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జంతు ప్రేమికుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు వెటర్నరీ వైద్యుల సమక్షంలో హత్యకు గురైన శునకాల శరీరభాగాలకు పోస్టుమార్టం నిర్వహించారు. సామూహిక హత్యలకు విష ప్రయోగం కారణమని తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా అసలు పెద్ద ఎత్తున శునకాలను హత మార్చింది ఎవరని విషయమే విచారణ కొనసాగుతుంది. తాజాగా నగర పాలక సంస్థ కార్యాలయంలో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. విడిఓస్ కాలనీ మున్సిపల్ జవాన్ ఆధ్వర్యంలో అతని కి సహాయకుడిగా ఉండే త్రీ టౌన్ ఏరియా కు చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తుంది. శునకా లకు మాంసంలో విషగూళికలు కలిపి హతమార్చినట్లు సమాచారం. శునకాలను హతమార్చిన ప్రదేశంలో సీసీ ఫుటేజీ కొంత లభ్యమైనట్లు సమాచారం. ఈ విషయంలో స్థానిక పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగించడం విశేషం. కార్పొరేషన్ లోని అధికారి సూచనతో జవాన్, అతని సహాయకుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు స్వయంగా కార్పొరేషన్ లోని శానిటరీ సిబ్బంది వాపోవటం విశేషం. మూగజీవులను అత్యంత దారుణంగా హతమార్చిన ఘటనపై జంతు ప్రేమికులు కోర్టును ఆశ్రయించి నట్లు తెలుస్తుంది. నగరంలోని శునకాల సామూహిక హత్యల ఉదంతం పై కలెక్టర్ నివేదిక కోరినప్పటికీ ఇప్పటివరకు సంబంధిత కార్పొరేషన్ శానిటరీ అధికారులు ఘటనకు సంబంధించిన నివేదిక అందించకపోవడం పై పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఇది ఇలా ఉండగా శునకాల మరణాలపై సంబందించిన అధికారులు నివేదిక ఇవ్వడంలో ఇంతా జాప్యం చేయడం పై పలు అనుమానాలకు తావ్వు ఇస్తోంది. తక్షణమే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# ఎస్ఎస్ఆర్ ఫారాల సమర్పణలో ప్రజలు సహకరించాలి సిరికొండ తహశీల్దార్ రవీందర్ రావు



**నిజామాబాద్, నేటి శుభోదయ :**
సిరికొండ మండలంలో ఎస్ఎస్ఆర్ (SSR) ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయిందని సిరికొండ తహశీల్దార్ రవీందర్ రావు వెల్లడించారు.ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండటంతో ఫారాల సేకరణ ప్రక్రియలో కొంత జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 88 శాతం ఫారాలను సేకరించామని చెప్పారు.మిగిలిన ఫారాలను కూడా ప్రజలు త్వరగా పూర్తి చేసి సమర్పిస్తే, మండలంలో 100 శాతం లక్ష్యాన్ని వీలైనంత త్వరగా సాధించవచ్చని పేర్కొన్నారు. "ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు. కాబట్టి ప్రజలందరూ బిఎల్ఓ (BLO)లకు పూర్తిస్థాయిలో సహకరించి, ఫారాలను వెంటనే అందజేయాలి" అని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు




**మంథని, నేటి శుభోదయ :**
భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ సంచయ్ జన భాగీదారి (జెఎస్ జె బి ) 3.0 కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిష నర్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ యు. శారద, టీపీబీఓ వి. అశోక్ మెప్మా అర్పిలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ వంటి అంశాలు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భావితరాలకు నీటి భద్రతను అదించవ చ్చని పేర్కొన్నారు. నీటి వనరుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెప్మా సీఓ బి. లావణ్య, మెప్మా ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 46వ డివిజన్‌లో సర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన ఆర్‌జేసీ కృష్ణ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 46వ డివిజన్‌లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, త్రీ టౌన్ ఇన్‌చార్జ్ ఆర్‌జేసీ కృష్ణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని 198 పోలింగ్ బూత్‌ల పరిస్థితిని పరిశీలించి, అక్కడి ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఓటు ప్రాముఖ్యత, ఓటు విలువను ప్రజలకు వివరించి, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియలో ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కనకం భద్రయ్య, డివిజన్ అధ్యక్షులు బొల్లేపల్లి విజయ్, కార్యదర్శి గోదుమల శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకన్న, వేముల సత్యనారాయణ, కంపాటి వెంకన్న, నరసింహారావు, ముసలయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ దాడులు

- 13 మందిపై బైండోవర్ కేసులు
- తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు ఎదుట హాజరు
- అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూరు మండలంలో అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై మంగళవారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న 13 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, వారిని తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు ఎదుట హాజరుపరిచారు. మండలంలో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై వసంత లక్ష్మి , సిబ్బంది వీరభద్రం, సతీష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు 113 హైదర్ గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సామ ఇంద్రపాల్ రెడ్డి నియామకం



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి సూచనలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డివిజన్,మండలాల నూతన అధ్యక్షులను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షులకు పార్టీ నేతలు శుభాకాంక్షలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా 113 హైదర్ గూడ డివిజన్ కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సామ ఇంద్రపాల్ రెడ్డిని నియమించారు.సామ ఇంద్రపాల్ రెడ్డి నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.సామ ఇంద్రపాల్ రెడ్డి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,అత్యంత నిబద్ధతతో పనిచేసే క్రమశిక్షణ కలిగిన నాయకుడన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లోనే ఉంటరని పలువురు పార్టీ వర్గాలు తెలిపారు.పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషింస్తారు.ఆయన పడిన కష్టానికి,నిబద్ధతకు గుర్తింపుగా టీపీసీసీ అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించిందన్నారు.హైదర్ గూడ పరిధిలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంతో పాటు,ప్రజా సమస్యల పోరాటంలో ముందంజలో ఉంటారని నియోజకవర్గ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్,జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,కాంగ్రెస్ ముఖ్య నాయకులకు ఇంద్రపాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ ఏజెంట్లు పౌరులకు, సహాయ సహకారాలు అందించాలి

### - మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్, నేటి శుభోదయ :** ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు,అబ్జర్వర్ శంకర్ నాయక్,పార్లమెంట్ ఇంచార్జ్ నసీర్ అహ్మద్ కలిసి పలు 18,27,36,37,38 డివిజన్లో ఇన్చార్జీలు నిర్వహిస్తున్న పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ ఇన్చార్జీలతో మాట్లాడి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని, ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను ప్రతి ఇన్చార్జి అంకిత భావంతో నిర్వహించాలని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా ఎస్ఐర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎన్యుమరేషన్ ఫారాన్ని నింపి గడువులోగా సమర్పించాలని, ఓటరు జాబితాలో జాబితాలో పేరు, వివరాలు సక్రమంగా నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.బూత్ ఏజెంట్ లు అందుబాటులో ఉంటూ అవసరమైన 'సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి ఇన్చార్జి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.దేశంలో ఓటర్ల జాబితాలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించే ధోరణి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ముఖ్యంగా బీజేపీ ఓటర్ల జాబితాల విషయంలో అనుసరిస్తున్న విధానం ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు. ప్రజల మద్దతుతో గెలవలేని పరిస్థితుల్లో ఓటర్ల జాబితాల్లో మార్పుల ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అది ఎలాంటి కారణాలతోనూ కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ఓటు చోరీ ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలి. ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి బిఎల్ఏప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓటు హక్కు పరిరక్షణ కోసం క్షేత్ర స్థాయిలో యోధుడిలా పనిచేయాలి ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ జరుగుతున్న ప్రతి దశలోనూ అప్రమత్తత అవసరమని ఇప్పటివరకు ఓటు వేసిన వారికీ కూడా భవిష్యత్తులో జాబితాలో పేరు లేకపోయే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించే బాధ్యత కూడా బూత్ ఏజెంట్లపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మాజీ డివిజన్ అధ్యక్షులు, బిఎల్ఏ, బిఎల్ఓలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నా కూతురిని నాకు అప్పగించండి

- అసలు పోలీసులు పట్టించుకోవడం లేదా
- న్యాయం చేయాలని వేడుకున్న తల్లి గుగులోత్ సుజాత




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో యుక్త వయసులో ఉన్న ఆడపిల్లలు ఇంటి నుండి వెళ్లి పోతే ఆ విషయంపై పలువురు తల్లిదండ్రులు సంబందించిన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు కారేపల్లి, ఖమ్మం కు కూత వేటు దూరంలో ఉన్న రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేస్తున్నాయి. ఈ కేసులకు సంబందించిన విషయంలో పోలీసుల చర్యలపై పలు అనుమానాలు వ్యక్తం ఆవుతున్నాయి. గత నెల 31 నుండి తన కూతురు కనిపించడం లేదని, పోలీసులకు పిర్యాదు చేసినా ఇంతవరకూ ఆచూకీ తెలుసుకోలేదని, వెంటనే న్యాయం చేయాలని తల్లి గుగులోత్ సుజాత వేడుకుంది. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఒక సారి బాణోత్ ముఖేష్ అనే యువకుడు తన పాపను తీసుకెళ్తే వెతుకులాడి తీసుకొచ్చామని తెలిపింది. మళ్ళీ తన పాపకు మాయ మాటలు చెప్పి తీసుకెళ్లాడని, ఇంతవరకూ ఆచూకీ లేదని పేర్కొంది. ముఖేష్ మాత్రం ఉరిలోనే ఉన్నాడని, మేము ఎక్కడ వెతికినా పాప ఆచూకీ తెలియడం లేదని, ఈ విషయంపై కారేపల్లి పోలీసుకులకు పిర్యాదు చేశామని తెలిపింది. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నామని, పట్టించుకోవడం లేదని తెలిపింది. పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని పాప ను తమకప్పగించాలని వేడుకుంది. ఈ సమావేశంలో బాణోత్ మల్సూర్, బాణోత్ సరోజ పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా రఘునాథపాలెం మండలంలో గల ఓ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కూడా ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానం క్యాతం అశోక్ యాదవ్ సేవలను గుర్తించి నార్సింగి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామకం

**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుందన్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి సూచనలతో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డివిజన్,మండలాల నూతన అధ్యక్షులను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షులకు పార్టీ నేతలు శుభాకాంక్షలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా నార్సింగి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా క్యాతం అశోక్ యాదవ్ ను నియమించారు.సామ ఇంద్రపాల్ రెడ్డి నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.క్యాతం అశోక్ యాదవ్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,అత్యంత నిబద్ధతతో పనిచేసే క్రమశిక్షణ కలిగిన నాయకుడన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లోనే ఉంటరని పలువురు పార్టీ వర్గాలు తెలిపారు.పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని విజయవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషింస్తారు.ఆయన పడిన కష్టానికి,నిబద్ధతకు గుర్తింపుగా టీపీసీసీ అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించిందన్నారు. నార్సింగి పరిధిలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంతో పాటు,ప్రజా సమస్యల పోరాటంలో ముందంజలో ఉంటారని నియోజకవర్గ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్,జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,కాంగ్రెస్ ముఖ్య నాయకులకు క్యాతం అశోక్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, అవధూత దత్త పీఠంలో పూజా, అన్నప్రసాద వితరణ..



**మియాపూర్, నేటి శుభోదయ :** బి హెచ్ ఈ ఎల్ లో మంగళవారం రోజుశ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ,అవధూత దత్త పీఠం లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం లో నిర్వహించిన ప్రత్యేక పూజలలో, వారాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, వారాహి అమ్మ వారి, శ్రీ ఆంజనేయ స్వామి వారి పూజా సేవలో పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి దోనేపూడి రమాదేవి, భక్త బృందం. ఈ సందర్భంగా ఆలయం లో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. భక్తుల కోరికలు తీర్చే శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి సేవలో పాల్గొనడం ద్వారా భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందుతాయని తెలిపారు, ఈ సందర్భంగా భక్తులకు స్వామి వారి దర్శనం, అన్న ప్రసాదం వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని, వారాహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు ఘనం గా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బల్కంపేట ఎల్లమ్మ తల్లి ప్రత్యేక పూజా కార్యక్రమంలో దోనేపూడి రమాదేవి..



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** మంగళ వారం రోజు ఉదయం బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయ అసిస్టెంట్ ఎక్జుక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి పాల్గొని పూజలు నిర్వహించారు. వారితో పాటు మంజుల, పద్మశ్రీ, గాయత్రి, ఉష, ఈశ్వరి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మ వారి ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620